SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

నూర్జహాన్ సెంట్స్ కంపెనీ వారి
ఎగ్జాట్రా స్పెషల్ సెంట్
ఆధునిక పరిమళ సమ్మేళనం
భారతదేశం అంతటా దొరకును
నూర్జహాన్ సెంట్స్ కంపెనీ... పిఠాపురం...

ఆంధ్రపత్రిక

Regd H NO 506 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO సంపుటం 56 సంచిక 33

విజయవాడ, శనివారం 3-5-1969 THE ANDHRA PATRIKA ఉదయం ** 6 పుటలు : 12 పైసలు

ఓం సం. లూ. ప్రభృతిగాంచినవి!
నవరసంహతైల్యం — ఇదియేనామనేకాక్షయబలహరతహరింది పిలుమును కర్ణపుష్పిని, దాతు పుష్టిని కల్పించును. 1 డబ్బి 4.50
అర్జునము గర్భనాయకుని, మలబద్ధకము పారదోలి కాలకృత్యము సుఖముగా కల్పించును 1 డబ్బి 1.75 — రోజా పుష్పలేహ్యం
గంధకరసాయనం — సత్వసమతిక సమయాబలకరి, రుచుమంగళకరి మృత్యుంజయ సోపాన్ల సిద్ధపుష్పాదులు మరియు ఇతర సత్వబలాలను సమకూర్చుటకు గాను 1 డబ్బి 3.50
అన్నిటికి పోస్టేజి అదనము - పెద్ద డబ్బాలకు ఉచితము. పరిమాణ తేడాలు పరిశీలించుకొనుడు.
వి.కె.సి. అండుకో ఆయుర్వేద సమాజం
పిఠాపురం :: నెల్లూరు జిల్లా.

జంటనగరాలలో హర్తాళ్ : రెండు బస్సులు, ఒక పాఠశాల దగ్ధం

హోటళ్లపైన, షాపులపైనప్రత్యేక తెలంగాణావాదుల దాడులు

ప్యాసెంజర్ రైలు వంటబోగీ దగ్ధం

విజయవాడ — డోర్నకల్ సెక్షన్‌లో సంఘటన

హైదరాబాద్, మే 2 : విజయవాడ—సికింద్రాబాద్ ప్యాసెంజర్ రైలుకు తగిలించబడిన ఖాళీ వంట బోగీ తగులబడుతూ వుండగా నేటి ఉదయం గంగారం స్టేషన్‌వద్ద కనుగొన్నారు ఆ బోగీని వెంటనే రైలునుంచి విడదీసి వేశారు. అగ్నిమాపకదళంవారు వచ్చి రెండుగంటలలో మంటలను ఆర్పివేశారు. ఈ అగ్ని ప్రమాదం యాదృచ్ఛికంగా జరిగిందని భావిస్తున్నారు. ఈ బోగీ కాలిపోవడంవల్ల 50 వేల రూపాయల నష్టం జరిగిందని రైల్వే ప్రతినిధి ఒకరు అన్నారు. ప్రమాదంలో ఎవరికి గాయాలు కాలేదు. రైలు రాకపోకలకు అంతరాయం కలుగలేదు.

గంగవెని స్టేషన్ విజయవాడ—డోర్నకల్ సెక్షన్‌లో వున్నది.

కమ్యూనిస్టుల నిరసన

హైదరాబాద్, మే 2 : నిన్న హైదరాబాద్‌లో పరీక్షలు జరిపిన కాల్పులకు కమ్యూనిస్టుపార్టీ వారు తమ నిరసన తెలియజేశారు. కాల్పులు అత్యవసరంగా జరిపారని వాదించడం చాలు

ప్రస్తుత తీవ్ర పరిస్థితి దాటిపోయాడని ముఖ్యమంత్రి ప్రకటించారు. ప్రధాని హైదరాబాద్ సందర్శించాలని, రాజకీయపరిష్కారాన్ని సూచించాలని పరిస్థితి మరింత అధ్వాన్నం కాకుండా ఉండడానికి ఆదుకోవలసిందిగా ఆయన ఒకపాలి పిలుపునిచ్చారు.

పలు ప్రాంతాలలో లాఠీఛార్జి: వీధులలో మరింత ఎక్కువగా గస్తీ

గురువారంనాటికాల్పులకునిరసనప్రదర్శన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మే 2

తెలంగాణా ప్రజానీకము, విద్యార్థి కార్యాచరణ సంఘం పిలుపు పురస్కరించుకొని నేడిక్కడ హర్తాళ్ జరిగింది. తెలంగాణా ఆంధ్రోద్యోగులు నేటి ఉదయం సికింద్రాబాద్‌లో రెండు ఆర్. టి. సి. బస్సులను తగులబెట్టారు.

ఈ సంఘటనను పురస్కరించుకొని రోడ్డురవాణాపరమైన అధికారులు నగరంలోని వివిధ మార్గాలనుంచి బస్సులను ఉపసంహరించి వేశారు.

నిన్నటి పోలీసు కాల్పులలో ముగ్గురు మృతి చెందిన సంగతి తెలియచేయడానికి, నిన్నటి సంఘటనలలో పోలీసుల అత్యాచారాలను నిరసించడానికి తెలంగాణా ప్రజానీకం, విద్యార్థి కార్యాచరణ సంఘం పిలుపునిచ్చారు.

నాచారం ప్రాంతంలోని బాలికల పాఠశాలలో కొంత భాగాన్ని ఆందోళనకారులు తగులబెట్టారు. బస్సులు అందోళనలోనున్నాయని, కుర్చీలను ధ్వంసం చేశారు. అగ్నిమాపకదళం వారు వెంటనే అక్కడకు వెళ్లి మంటలను ఆర్పివేశారు.

సమితి సభ్యులు సభ్యుడ్లీలు ధరించి జంటనగరాలలో పికెటింగ్ లేబుల్ ఎమ్మెల్యేలు ఒకపాలి తిరుగుతూ వుండగా నేటి ఉదయం [illegible] పెక్కు దుకాణాలవారు, వారిని చూసి వెంటనే తలుపులు మూసివేశారు. దుకాణాలు మూసివేయవలసిందిగా పర్యటకులను కోరుతూ కార్యకర్తలు తిరిగిన ఒకవ్యాపారిని పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు.

దుకాణాలపైన, హోటళ్ళపైన రాళ్ళు విసరడం కనిపిస్తున్న అల్లరిమూకలను పోలీసులు లాఠీ తో తరిమివేయడం కన్పించింది. పెక్కుకీలు ప్రాంతాలలో పోలీసు బందోబస్తును తీవ్రతరం చేశారు.

రైలుపంతెన దగ్ధం

[illegible] మధ్య రైల్వేలో [illegible] — సికింద్రాబాద్ సెక్షన్‌లో వికారాబాద్, సదాశివపేట మధ్య ఒకరైలు వంతెనపైన కొయ్య స్లీపర్లు తగుల బెట్టినట్టు రైల్వే వర్గాలద్వారా తెలియవచ్చింది. పెరికలమ్యానికేషన్ మార్గాలను కూడా వారు ధ్వంసం చేశారు. పోలీసు అధికారులు, రైల్వే రక్షక సిబ్బంది ఆ ప్రాంతానికి హుటాహుటిన వెళ్లారు.

పాతబస్తీలోని యాకత్‌పురంలో ఒక మునిసిపల్ గరాజ్ వాహనాన్ని ఆందోళనకారులు తగులబెట్టారు.

సుల్తాన్‌బజార్ ప్రాంతంలోదుకాణాలు, హోటళ్ళపై దాడిచేయడానికి ప్రయత్నించిన దౌర్జన్య మూకపైన గుంపును పోలీసులు లాఠీఛార్జీ చేసి తరిమివేశారు. ఈనాటి ఘటనలు తరిమివేసి అన్ని దుకాణాలను మూసివేశారు.

యాకత్‌పురలో నేటి తెల్లవారుజామున రెండు గుడ్డివాటాలను తగులబెట్టారు.

పోలీసాజ్ఞలు అమలులో వున్నప్పటికి, ఆందోళనకారులు ఒక్కటి జలుగా తిరుగుతూ హర్తాళ్ చేయవలసిందిగా ప్రజలకు పిలుపునిచ్చారు. హర్తాళ్ సికింద్రాబాద్‌లో పూర్తిగాను, హైదరాబాదులో పాక్షికంగాను విజయవంతమైనది. ఉస్మానియా పోలీసు ఛౌకీలు పోలీసుల పికెటింగ్‌లో ఎమ్మెల్యేలు తిరుగుతున్నారు. నగర పోలీసు దళాలు నిరంతరం నగరమంతటా గస్తీ తిరుగుతున్నాయి.

అబిడ్స్ సర్కిల్‌లో ఒక హోటల్‌పై దాడి చేయడానికి ఒక గుంపు యత్నం చేసింది. కాని పోలీసుల జోక్యంతో రాళ్లదాడిలో ఆ ప్రయత్నం విఫలమయింది.

నిజామాబాద్, సదాశివపేటల మధ్య రైలు పట్టాలు గత అర్ధరాత్రికూడా తగులబడుతూనే వున్నాయి. ఒక గ్యాంగ్‌మెన్ మంటలను చూసి అధికారులకు తెలియచేశాడు.

తిరుపతి, అనంతపురం, కర్నూలు, కడప, ఒంగోలు పట్టణాలలో ఆందోళనకారులు రైళ్లను రాళ్లతో తరిమివేశారు. ఆందోళనకారులు రైళ్లను ఎర్రగుడి వద్ద ఆపివేయడం కారణం ఏమంటున్నారు.

ఉద్యోగస్తులకు యిబ్బంది

ఉదయం 8—30 గంటల జంటనగరాలలో సిటీ బస్సులు ఉపసంహరించడంతో ఆఫీసులకు వెళ్ళవలసిన ఉద్యోగులు ఎన్నో యిక్కట్లు పడవలసివచ్చింది. కిలోమీటరు నడిచి, సికింద్రాబాద్ రిజర్వేషన్ ఆఫీసు వద్దకు వెళ్లారు. కొందరు లారీలపట్టుకొని వుండిపోవలసివచ్చింది. బస్సులు కూడా ఆందోళనకారులు నడపనివ్వలేదు. అనేక బస్సులు నడిపిన బస్సులలో చాలా బస్సులు.

అగ్నిమాపకదళం తృషి

అగ్నిమాపకదళం నిన్న సాయంత్రం ఎనిమిది ఆపిన 14 కేసులకు స్పందించింది. కాని 14వ్వ అగ్నిప్రమాదాలను నివారించింది. తెలంగాణా ఆందోళనకారులు నిన్న పెట్రోలు బాంబులు విసిరివేయడం వల్ల తెలుపు మూడు పెట్రోలు బంకులు, ఒక జనరేటర్ ఆయిల్ ట్యాంకు, ఒక పాల సెలు, ఒక జనరేటర్ ఆయిల్ ట్యాంకు, ఒక పాల

(మిగతా 4 వ పేజీలో)

ఆర్.టి.సి. సిబ్బంది వేతనాలు పెంపు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మే 2:

వేతనపు స్కేళ్ళ సవరణ విషయంలో ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్ సిబ్బంది యూనియన్‌కు ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్‌కు మధ్య ఒప్పందం కుదిరింది.

ఈ ఒప్పందం సంవత్సరంపాటు అమలులో ఉంటుంది.

ఈ ఒప్పందం ప్రకారం 3వ తరగతి సిబ్బందికి ఇప్పుడు నిర్ణయించిన వేతనానికి కనీసం రు. 5 లు, 4వ తరగతి సిబ్బందికి రు. 3 లు అదనంగా లభించేట్లుగా వేతనపు స్కేలు సవరించబడింది.

కేంద్ర వేతనసంఘం ఆమోదించిన ప్రకారం అమలు జరపడానికి తోడ్పడ్డారు రవాణా కార్పొరేషన్ అంగీకరించింది. రిటైర్మెంట్ వయస్సు పెంచడం, గ్రేచ్యుటీ, ప్రావిడెంట్ ఫండ్ పథకాలకు తాత్కాలికంగా 1—6—67 నుంచి చెల్లిస్తారు.

ఇంటి అద్దె అలవెన్సు : ఇప్పుడు ఇంటి అద్దె అలవెన్సు నిర్ణయించబడుతున్నట్టే, ఆ అలవెన్సును పెంచుతారు, ఇప్పటికిలు ఇంటి అద్దె అలవెన్సు చెల్లించని కేసులు ఇంటి రిపోర్టులు ఇవ్వవలసి ఆ అలవెన్సు చెల్లిస్తారు.

గ్రేడ్ 1 ఆఫీసర్, గ్రేడ్ 1 కంట్రోలర్స్, గ్రేడ్ సర్వీసులు సెక్షన్ గేట్ మెయింటెనెన్స్ వర్కర్లకు ఇవ్వబడుతుంది.

నిరసన ప్రదర్శనలు సిటీ—సరం—అలోచెడ్స్ అలవెన్సు పెంపు 10—లు మించరాదు అయింది.

రిటైరయిన నాటికి జనరేటర్ సెలవులో సిబ్బందికి 1—1—69 నుంచి అమలుగా నెలకు జీతపు రుసుములు ఇస్తారు. ఇది పరిశ్రమలో [illegible]

పి.ఎల్. 480 గోధుమల రవాణాలో జాప్యానికి అవకాశం

వాషింగ్టన్, మే 2 : ప్రస్తుత పి.ఎల్—480 ఒప్పందం క్రింద సరఫరా అయ్యే గోధుమలలో యింకా రవాణా కాకుండా మిగిలి ఉన్న నాటిలో చాలా భాగం గోధుమలను జూన్ 30 లోగా కొనుగోలు చేసి, రవాణా చేయించడానికి భారత్ ఏర్పాటు చేసుకుంటున్నది. అయితే కొంత సరకు రవాణా కొత్త సీజను లోనే జరగగల అవకాశాలు కన్పిస్తున్నాయి.

ఈ ఒప్పందం క్రింద భారత్ నిన్న 74 వేల టన్నుల గోధుమలు కొనుగోలు చేసింది. గోధుమల కొనుగోలుకు అమెరికా వ్యవసాయ శాఖ యిదివరకే యిచ్చిన అనుమతుల క్రింద భారత్ యీ నెలాఖరులోగా సుమారు 3,21 వేల టన్నుల గోధుమలు కొనుగోలు చేయవలసి ఉన్నా.

మరో 3,90 వేల టన్నుల గోధుమల కొనుగోలుకు అమెరికన్ అధికారులు అనుమతి మంజూరు చేయవలసివున్నది. ఈ అనుమతి లభిస్తే గత సెప్టెంబర్‌లో కుదిరిన పి. ఎల్—480 ఒప్పందం క్రింద సరఫరా కావలసి ఉన్నమొత్తం 23 లక్షల టన్నుల గోధుమల కొనుగోలుకు అనుమతి లభించి నట్లవుతుంది.

ఈ గోధుమల సరకును జూన్ 30 లోగా కొని రవాణా చేసుకో దలచినట్లు భారత్ సరకే తెలియజేసింది. రావాల్సిన కొద్ది రోజుల అమెరికా ఆందోళనకు సంబంధించిన అనుమతి జారీ చేయగలదని భావించబడుతున్నది.

రవాణా వ్యవధి పొడిగింపు వింత సరకునకు జరగుతుంది, ఈ అనుమతి జారీ అయ్యేంత [illegible]

శాశ్వతమైన విలువపొందే రచనలు చెయడం అవసరం

రచయిత్రుల చతుర్థ మహాసభ ప్రారంభిస్తూ ఉత్తరప్రదేశ్ గవర్నర్ గోపాలరెడ్డి ఉద్బోధ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) విజయవాడ, మే 2:

రచయిత్రులు మహాసభలను నిర్వహించుకోవడం శుభారంభం. ఉంటున్న బానిసత్వం నుంచి విముక్తి సాధించుకోవాలని తమ ఆత్మగౌరవాన్ని పునఃస్థాపితం చేసుకోవాలని నిరూపించడం వంటిదని ఉత్తరప్రదేశ్ గవర్నరు డా॥ బెజవాడ గోపాల రెడ్డి ఇక్కడి ఆంధ్ర రచయిత్రుల చతుర్థ మహాసభకు అధ్యక్షతవహిస్తూ ఉద్ఘాటించారు.

మనిషిలమైన ప్రకారంలో నిర్వహించబడిన ఈ మహాసభకు ఆంధ్రరాష్ట్రంలోని వివిధ జిల్లాలనుంచి రచయిత్రులు అందరూ రాకపోయినా, స్త్రీ పురుష భేదాలతో ఆవరణ అంతా నిండిపోయింది.

శ్రీ గోపాలరెడ్డి తమ ప్రసంగంలో ఇతర రాష్ట్రాలకన్నా ఆంధ్రలో రచయిత్రులసంఖ్య ఎక్కువగా ఉండటంపట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అయితే ఈ రచనలు కేవలం కార్యనిర్వహకులకు, వారి, మానవతికల గురించే సంకల్పం పడకూడదని, కేవలం తాత్కాలిక ప్రయోజన సాధనకు గాక శాశ్వతమైన విలువలను పొంది, సరిచేయగలగాలని శ్రీ పాటిల్ అన్నారు.

రచయిత్రులు తమ పేర్లతో పుస్తకాలు వెలువరించడం, వాటి అమ్మకాలు ద్వారా వచ్చిన డబ్బు తమ సొంతమని భావించడం, ఇలాంటి ఆలోచనలు ఆధునిక రచయిత్రులకు తగవని, ఇవి వారి వ్యక్తిత్వాన్ని సమకూర్చుకోవాలని ఉద్బోధించారు.

రాజకీయాల వల్లనే మోతలు తాత్కాలిక ధనిక ప్రయోజనం మాత్రమే అని, సాహిత్యం ఒక్కటే శాశ్వతంగా నిలుస్తుందని ప్రకటించి, అందుకు వాల్మీకి, కాళిదాసు, తిక్కన మొదలగు మహాకవులను పేర్కొన్నారు. రచయిత్రులు పాండితీ ప్రదర్శనం సాధించుకొని ప్రాచీనుల రచనలలోని అంశాలను గమనించ గలిగి ఉండాలి అన్నారు. ఇటువంటి మహాసభలు ఏర్పాటు చేసేప్పుడు ఆ సంవత్సరంలోగాని, అంతకు ముందు 1, 2 సంవత్సరాలలో గాని ప్రకటింపబడ్డ రచయిత్రుల రచనల ప్రదర్శన ఏర్పాటు చేయాలని సూచించారు. అక్కోలోని రచయిత్రుల సంఘం వారు యావద్భారత దేశంలోని రచయిత్రుల రచనల గ్రంథాలయం ఏర్పాటు చేయాలని సంకల్పిస్తున్నారని, అందులో ప్రముఖ ఆంధ్ర రచయిత్రుల గ్రంథాలకు స్థానం లభించ గలదని ఆశించారు.

ఈ మహాసభ తెలంగాణ వంట తర్జన భర్జనలతో కూడిన సమస్యల చర్చకు వేదిక కాకూడదని, అటువంటి సందేహాలను హైదరాబాదులో తమతో కొందరు వ్యక్తంచేశారని తెలియ జేశారు. సమకాలిక పరిస్థితులకు సాహిత్యం ఒక దర్పణం వంటిదని, అయినా కేవలం సాంఘిక ఆర్థిక సమస్యలను మహిమాపంచేయడం రచనల ప్రయోజనం కాకూడదని నాయకా నాయక సంఘటనల ద్వారా నిర్మాణాత్మకమైన పరిష్కార మార్గాన్ని రచనలు చాటవలసి వుందని శ్రీ గోపాలరెడ్డి ఉద్ఘాటించారు.

ఈ మహాసభను కేంద్ర ప్రభుత్వ పౌర విమానయానశాఖ ఉపమంత్రి డా. శ్రీమతి సరోజినీ మహిషి ప్రారంభించారు. సమావేశకర్త శ్రీమతి కమలకుమారి పరిచయవాక్యాలు పలికారు. ఆహ్వాన సంఘం అధ్యక్షురాలు శ్రీమతిఅపూల జయప్రదాదేవి శ్రీ గోపాలరెడ్డికి, శ్రీమతి సరోజినీమహిషికి పుష్పమాలలు, సన్మాన పత్రాలు సమర్పించి, సూచన పత్రాలు బహూకరించారు.

స్థానిక మహిళా మండలి ఉపాధ్యక్షురాలు శ్రీమతి పి. లక్ష్మీబాయికూడా సన్మానపత్రం సమర్పించారు. ఆహ్వాన సంఘ కార్యదర్శిని శ్రీమతి మద్ది రంగనాయకమ్మ ఆంధ్రరచయిత్రుల సంఘ కార్యదర్శిని శ్రీమతి నాయని కృష్ణకుమారి వార్షిక నివేదికలను సమర్పించారు.

కోసిపూర్ అధికార్లపై కోర్టులో విచారణ

రాష్ట్ర ప్రభుత్వ వైఖరి : బాసు వివరణ

కలకత్తా, మే 2: కోసిపూర్ కర్మాగారంలో కాల్పుల సందర్భంగా న్యాయస్థానంలో అధికారులను విచారించడానికి కేంద్రప్రభుత్వం అనుమతి ఇవ్వకపోతే సుప్రీంకోర్టును రాష్ట్రప్రభుత్వం ఆశ్రయించ గలదని పశ్చిమబెంగాల్ ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతి బాసు నేడిచ్చట ప్రకటించారు.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం విచారణ సంఘంతో సహకరించకపోతే అధికారులపై కేసులు పెట్టేందుకు కేంద్రం అనుమతి ఇవ్వకపోవచ్చునని నిన్న రాజ్యసభలో రక్షణ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పిన ప్రకటనను శ్రీ బసు ప్రస్తావించి సీజ్ స్ట్రేట్ కోర్టులో ఇప్పుడు కేసు ఉన్నది కాబట్టి విచారణ సంఘం అవసరమని రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి తెలియజేసిందని పేర్కొన్నారు.

జూన్ 1వ తేదీన ఫ్రెంచ్ అధ్యక్ష ఎన్నికలు

పారిస్, మే 2 : జనరల్ డిగాల్ స్థానానికి కొత్త అధ్యక్షుని ఎన్నుకోవడానికి ప్రెస్లో జూన్ 1వ తేదీన ఎన్నికలు జరుగుతాయి.

మొదటి రౌండు పోటీలో ఎవరూ గెలుపొందకపోతే జూన్ 15వ తేదీన రెండవ రౌండ్ పోటీలు జరుగుతుంది.

జనరల్ డిగాల్ రాజీనామా చేసిన తరువాత తాత్కాలికంగా అధ్యక్ష పదవిని స్వీకరించిన శ్రీ అలాయిస్ పాంపిడో మొదటి పోటీగా సుంప్రదాయ సమావేశానికి అధ్యక్షత వహించిన అనంతరం ఈ విషయం ప్రకటించారు.

అధ్యక్ష పదవికి జరిగే పోటీలో శ్రీ పాంపిడో శ్రీ గస్టన్ డెఫెరే (ప్రధానంగా పోటీ చెప్పబడ్డారు.

జపాన్‌కు యీ యేడు కోటిన్నర టన్నులముడి యినుము ఎగుమతి

టోక్యో, మే 2 : కరిబరన్ ఇనుము గనుల నుండి ఈసంవత్సరం 40 లక్షల టన్నులకాకుండా ఖనిజం దిగుమతి చేసుకోవడానికి జపాన్ ఉక్కు పరిశ్రమవారు భారత లోహాల ఖనిజ వాణిజ్య సంస్థతో నేడు ఒక ఒప్పందం చేసుకున్నారు.

రైలుతిప్పుకుండి మరో 33 లక్షల టన్నుల ముడిఇనుమును దిగుమతి చేసుకోవడానికి జపాన్ ఉక్కు పరిశ్రమవారు భారత లోహాల ఖనిజ వాణిజ్య సంస్థతో నేడు ఒక ఒప్పందం చేసుకున్నారు.

జపాన్‌లో 9 కర్మాగారాలు ఒప్పందం చేసుకున్నట్లు పుట్టి ఇనుమునంస్థ నేడు ప్రకటించింది.

ఈ సంవత్సరంలో భారతదేశంనుండి 1 కోటి 50 లక్షల టన్నుల ముడిఇనుము జపాన్‌కు ఎగుమతికాగలదని ఇనుమంస్థ పేర్కొన్నది.

కాంగ్రెసుపార్టీలో ధ్రువీకరణ జరగాలి

ఎస్. కె. పాటిల్ సూచన: పార్టీలో కమ్యూనిజం ప్రవేశపెట్టే యత్నంపై దాడి

పనాజీ, మే 2 : కాంగ్రెసుపార్టీని సమర్థత సమర్థవంతమైన సంస్థగా రూపొందించేందుకు బుద్ధిపూర్వకంగా దానిని వీలుదీయాలని శ్రీ ఎస్.కె. పాటిల్ నేడు గట్టిగా వాదించారు.

ప్రస్తుతం అది ఒక పార్టీ కానేకాదని ఆయన చెప్పారు.

బస్కాంతి పార్లమెంటరీ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ముగిసిన అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శ్రీ పాటిల్ ఈ అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఈనాడు కాంగ్రెసుపార్టీ పలు రకాల వ్యక్తులతో కూడిన మిశ్రమంగా ఉన్నదనీ, తమ గమ్యమేమిటో వారికి తెలియదనీ శ్రీ పాటిల్ అన్నారు. 'ప్రస్తుతం కాంగ్రెసు పార్టీ రైల్వే ప్లాట్‌ఫారంలోనుండి అధ్వాన్నంగా ఉన్నది. రైల్వే ప్లాట్‌ఫారంమీద ఉండే జనానికి కనీసం వారి గమ్యస్థానమైనా తెలుసు అని ఆయన వివరించారు.

పార్టీని సభిన్న మార్గాలలో లాగడానికి సభ్యులు ప్రయత్నిస్తున్నప్పుడు దానిని ధ్రువీకరణ ప్రయోజనమేమీ ఉండదని శ్రీ పాటిల్ అన్నారు.

"పార్టీలో కుమ్ములాటలు కొనసాగుచున్నవి, సమర్థత అంటూపోయి ప్రమాదం తెచ్చిపెట్టగలదేమోనని పార్టీ సభ్యులైన వారికి భయపడి ధ్రువీకరణం జరగడం మంచిది అని ఆయన వివరించారు.

తమకు, యువ కాంగ్రెసువాదులకలదు తున్న వారిని ఎక్కడా సంతస లేదని సింహ

అచ్యుతరెడ్డి, మదన్‌మోహన్, మల్లిఖార్జున్ ప్రభృతులకు ప్రధానమంత్రి ఆహ్వానం

హైదరాబాద్, మే 2 : తెలంగాణా సమస్యపై మే 6వ ఢిల్లీలో చర్చలు జరపడానికి తెలంగాణానుంచి మరి 15 మంది కార్యకర్తలను, నాయకులను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఆహ్వానించారు.

ఎన్. టి. గిరి గారు తెలంగాణా ప్రజా సమితి అధ్యక్షులు శ్రీ మదన్‌మోహన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వెంకటరామారెడ్డి, విద్యార్థి నాయకుడు శ్రీ మల్లిఖార్జున్ శాసనసభ్యులు శ్రీ అచ్యుతరెడ్డి, శ్రీ బద్రీవిశాల్‌పిట్టి, శ్రీ టి. పురుషోత్తమరావులను కూడా ఆహ్వానించారు.

పోలీస్ కాల్పులపై మామూలువిచారణ

రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 2 : నగరంలో నిన్న సాయంత్రం తెలంగాణా కోర్కెల దినం సందర్భంగా వివిధప్రాంతాలలో జరిగిన పోలీసు కాల్పులు గురించి ప్రభుత్వం తన మామూలు వివరణ జరిపిస్తుందని రాష్ట్రప్రభుత్వ అధికార ప్రతినిధి ఒకరు నేడు పత్రికలవారికి చెప్పారు.

మామూలు విచారణ అంటే ఇటువంటి సందర్భములలో జిల్లామేజిస్ట్రేటు తన కింది అధికారులలో ఎవరినైనా ఒకరిని విచారణ జరుపుటకు నియమించవచ్చును.

—:o:—

బ్రహ్మానందరెడ్డి జలగంల సమాలోచన

హైదరాబాద్, మే 2 : శ్రీ జలగం వెంగళరావు నేటి మధ్యాహ్నం 3—30 గంటలకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని అసెంబ్లీ నిలయంలో కలుసుకున్నారు.

ప్రాంతీయసంఘం అధ్యక్షుడు శ్రీ కె. చొక్కారావు నిన్న సాయంత్రం ముఖ్యమంత్రిని వారి బసలో కలుసుకున్నారు.

ముస్లిం వ్యవహారంపై సుప్రీంకోర్టు తీర్పు:

న్యాయశాస్త్రవేత్తల సంఘం పరిశీలన ప్రారంభం

బొంబాయి మే 2 : ప్రభుత్వ ఉద్యోగులకు నివాసార్థస్థలాలు కేటాయించేటప్పుడు ఒక్కటి (ముస్లిం సంఘాలు) లోనే మెజారిటీ సెక్షన్లకు మాత్రమే కోర్టు కొట్టివేసిన నందున ఆ తీర్పును పరిశీలించి ఆ తీర్పు వల్ల ఏర్పడిన పరిస్థితి చక్కదిద్దడానికి తగిన సిఫారసులు చేసేందుకుగాను భారత న్యాయశాస్త్రవేత్తల సంఘం మరో న్యాయశాస్త్రవేత్తల సంఘం నేడు సమావేశమైంది. ముగ్గురు సభ్యులతో ఈ న్యాయశాస్త్రవేత్తల సంఘంలో ఎమ్. సి. సెతల్వాడ్ అటార్నీ జనరల్ నిరేదే కూడా ఉన్నారు.

ఈ సంఘ సమావేశం బొంబాయిలో శ్రీ సెతల్వాడ్ నివాస భవనంలోనే జరిగింది. నిజాం సెక్రటేరియట్‌లో ముస్లిం సంఘాలకు ఎలా ఉండేదో ఆ తరువాత ఎలా ఉండేదో ఈ సంఘంవారు, ఆంధ్రప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శి శ్రీ కె. వీరప్పయ్య, ఉపకార్యదర్శి రిటైరయిన జడ్జీలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంఘ సమావేశం రెండున్నర గంటలసేపు జరిగింది. రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి.వి. నరసింహారావు, అడ్వకేట్ జనరల్ శ్రీ పి. రామచంద్రారెడ్డి మరి ఇద్దరు మంత్రులు ఇక్కడికి వచ్చారు. రేపటి ఈ సంఘ సమావేశంలో పాల్గొంటారు.

రేపు, సోమవారంకూడా ఈ న్యాయశాస్త్రవేత్తల సంఘ సమావేశం ఇక్కడ జరుగుతుంది.

కేంద్రప్రభుత్వ న్యాయశాఖ అదనపు కార్యదర్శి శ్రీ ఎస్. దేశీయాంగశాఖ ఉప కార్యదర్శి పరిశోధించడానికి ఈ సమావేశానికి హాజరవుతున్నారు.

ఈ నెలాఖరుకు ఈ సంఘం నివేదిక సమర్పిస్తుంది.

సుప్రీంకోర్టు తీర్పువల్ల ఏర్పడిన పరిస్థితిని ఎదుర్కొనడానికి ఆంధ్ర ప్రభుత్వం ఒక పథకాన్ని తయారు చేసింది. రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి.వి. నరసింహారావు పత్రికా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిలో చెప్పారు. అయితే ఆ పథకం వివరాలేవో వెల్లడించలేదు. ఇటీవల న్యాయశాస్త్రవేత్తల సంఘానికి సమర్పించడం జరుగుతుందని చెప్పారు.

కృతజ్ఞతాభివందనములు
27—4—69 న గతించిన మా ప్రియతమ పుత్రుడు సి॥ విజయకుమార్‌దేవిని విజయవాడ కాపులవీధి శ్రీ మల్లాది వెంకటరావు (I.T.O.) గారి చిన్నకుమారుడు చి॥ వెంకటసుబ్బరామేశ్వర ప్రసాద్, ఓ.సం.(ord year) కు ఇవ్వ వలసినవి రాలేదు. సంతాపంతో మా అప్యాయతను పంచుతూ ఇచ్చినవి ఇచ్చినట్లుగా పరిగణించి మంచి పుస్తకాలు, పత్రికలు, పుస్తకాలు ఇవే మా మనుమడి పుట్టిన రోజున పంచుతాము.
ధారా సత్యనారాయణ (విజయా పిక్చర్స్)
ధారా వెంకట్రావమ్మ

3 నవరాయి
ప్రత్యేక చిత్రం
రభాషిసత్యం
దర్శకత్వం జి.విశ్వనాథం నిర్మాత M.A.నాజం రచన ఉత్తరాయ పూర్ణా
NAVRANG

పసిపిల్లల ఆరోగ్యానికి
బాల్య ప్రాశ
జిడ్డలకు రుచికరమైన టానిక్కు
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేట్ లిమిటెడ్
కంచి నగరాన్ని మరియు

చేకన్ ఫ్యాక్టరీ, గన్నవరం

టెండరు నోటీసు

ఎస్. 160 విత్ఇన్ ఇండెక్ మరియు తేదీ చాసిస్‌కు బాడీ కట్టుటకు తేదీ : 15—5—69 సా: 4 గంటలలోగా చేరు వల్లు జనరల్ మేనేజర్, చేకన్ ఫ్యాక్టరీ, గన్నవరం వారిచే సీల్డ్ టెండర్లు, కోటేషను మన్నవి. ఈ టెండర్లు అదేదినము సా: 5 గంటలకు తెరువబడును.

టెండరు డాక్యుమెంట్లు మరియు యితర వివరములకావలసినవారు, తేది15—5—69 లోగా పనిదినములలో రు. 5/— మరియు పోస్టులాక్సుక్రింద రు. 0—15పైచెల్లించి పొందవచ్చును. టెండరు ఫారములు యితరులకు మార్చకూడదు.

ఎస్. ఎస్. కృష్ణమూర్తి,
జనరల్ మేనేజరు.

పౌర విమానాశ్రయం

విశాఖపట్టణం

విశాఖపట్టణం, పౌర విమానాశ్రయం వద్ద మనూరు 786 ఎకరముల విస్తీర్ణము గల భూమిలో ఒక సంవత్సరం కాలం గడ్డి కోసుకొని, తిసుకొని వెళ్లుటకు హక్కు పొందే రీజు వకు 9—5—69 న 11 గంటలకు బహిరంగ వేలము నిర్వహింపబడును. రీజు కాలము, రీజును అంగీకరించిన తేది నుంచి 31 మే 1970 వరకు. హెచ్చు పాట మొత్తములో 50 శాతము రొకంగా వేలము ముగిసిన వెంటనే చెల్లించవలెను. విగత సొమ్మును డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్, న్యూఢిల్లీ, వారి యొక్క స్పెషల్ అప్రూవల్ వచ్చిన వెంటనే చెల్లించవలెను. ఏ కారణము తెలియజేయకనే వేలం పాట మొత్తమును లేక అన్నింటిని నిరాకరించు హక్కు వారిచే రిజర్వు చేసుకొనడమైనది హెచ్చు పాటదారుడు తన ఆఫరును విరమించుకొన్నట్లయితే తాను చెల్లించిన హెచ్చు పాట మొత్తములో 50 శాతం రొకం ఋక్షపక్షు కొనెదరు. హెచ్చు పాటదారుడు, హెచ్చు పాట మొత్తములో 10 శాతమును సెక్యూరిటీ డిపాజిటుగా చెల్లించవలెను. అతని పాటను అంగీకరించినప్పుడు అగ్రిమెంటు వ్రాసి యివ్వవలెను. రీజు యొక్క ఇతర షరతులు, నిబంధనలను విమానాశ్రయ అధికారి, పౌర విమానాశ్రయము, విశాఖపట్టణ వారిచే అన్ని పనిరోజులలోను ఉ 11 గంటల నుంచి సా. 4 గంటల లోపు లభించును. davp 641(5).9

విజయవాడ డివిజన్‌కు ప్రాజెక్టులు

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ చే బహూకరణ

విజయవాడ, మే 2 : విజయవాడ రైల్వే డివిజన్‌కు దక్షిణ మధ్య రైల్వే కేంద్ర సిబ్బంది సహాయ నిధి నుండి వారు ఒక ప్రత్యేక పథకము బహూకరించారు. కేంద్ర సిబ్బంది సహాయ నిధి నుండి 5 వేల రూపాయలు ఖర్చు చేసి తెప్పించ లేక 16 మిల్లీమీటర్ల ప్రొజెక్టరును సీ.పీలో 26 సంస్థానా లుండక్కడ రైలే ఇన్‌స్టిట్యూటు హాలులో జరిగిన సభలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరు శ్రీ ఎస్. ఎస్. స్వామినాథన్ బహూకరించారు. విజయవాడ డివిజన్ తరపున డివిజనల్ పర్సనల్ ఆఫీసరు శ్రీ జె. కె. ఛాఫర్ స్వీకరించారు. తరువాత శ్రీ స్వామినాథన్ లేక ప్రొజెక్టరుమీద ఫిలం ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేశారు.

విధి కనుటకు అధ్యక్షులు శ్రీ ఎ. ఆర్. మురళీధరరావు ప్రసంగిస్తూ దక్షిణ రైల్వే పరిధిలో ఒక్క విజయవాడ డివిజన్‌కే ప్రొజెక్టరు లేదని అందువల్ల డివిజన్‌లో సంగీతోత్సవానికిచ్చిన 1000 రూపాయలు, సత్యనారాయణపురం సిబ్బంది నివాస కాలనీ సౌకర్యాల నిమిత్తం యిచ్చిన 2000 రూపాయలు రైల్వే గ్రంథాలయానికి గ్రంథాల కొనుగోలుకు యిచ్చిన 4 వేల రూపాయలు కాక యిప్పుడు యీ ప్రొజెక్టరుకు 5 వేల రూపాయలు యివ్వటం జరిగిందన్నారు.

శ్రీ స్వామినాథన్ ప్రసంగిస్తూ, ప్రభుత్వ రంగంలో కృషి చేస్తున్న సంస్థలన్నిటిలో రైల్వే సంస్థ పెద్దది చాలా కాలంగా ఉన్నది కనుక సిబ్బంది క్షేమం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోటం జరుగుతోందన్నారు. ఈ సంస్థకు పురిగొల్పునైన సల్బంధ్రదాయం ఉందన్నారు. సిబ్బంది కాలనీ పరిశుభ్రత విషయం మరోదాని కది తీసిపోదని యిటువంటి కృషికి తగినంత ధనం రైల్వే శాఖ ఖర్చు చేస్తోందన్నారు. సిబ్బందిని చైతన్య వంతం చేయటానికి ఈ ప్రొజెక్టరు చాలా అవసరం అని దాన్ని సక్రమంగా వినియోగించుకో గలరని ఆశించారు.

శ్రీ ఛాఫర్ వందన సమర్పణ చేస్తూ ఇంత వరకు రంగస్థలంతెడియాల ద్వారానే సిబ్బందికి ప్రబోధం చేస్తున్న విజయవాడ డివిజన్ యొక్క తెరమీదటన ఉత్తేజ కార్యక్రమాన్ని నిర్వహించ గలదన్నారు. డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ ఆర్. శ్రీనివాసన్ కూడా సభకు హాజరైనారు.

బెల్లం ఎగుమతి అవకాశాల పరిశీలనకు విజ్ఞప్తి

తెనాలి, మే 2 : బెల్లంధర చాలా తక్కువగా ఉన్నదని, గిట్టుబాటుగాలేదని శాసన సభ్యులు శ్రీ యార్లగడ్డ వెంకటరావు ఒక పత్రికా ప్రకటనలో పేర్కొంటున్నారు. చెరకు రైతుల పరిస్థితి చాలా ఆందోళన కరంగా ఉన్నదని ఆయన పేర్కొన్నారు. బెల్లం ఎగుమతికగల అవకాశాలను పరిశీలించవలసిందిగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. లేక పోతే చెరకు రైతులు నివారితమైన నష్టంపాలవుతారన్నారు.

సమాజ పునర్నిర్మాణంలో స్త్రీలు నిర్వహించదగు పాత్ర

రచయితల సభలో సరోజినీ మహిషి హితవు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, మే 2 : భారత రాజ్యాంగం పురుషులతోపాటు స్త్రీలకు కూడా ప్రసాదించిన సమాన హక్కులు సంపాదించుకోటానికి పురుషులతోపాటు స్త్రీలు కూడా సమాజ పునర్నిర్మాణంలో సమాన భాగస్వాములు కావలసి వుందని శ్రీమతి సరోజినీ మహిషి నొక్కి వక్కాణించారు.

డా. గోపాలరెడ్డి ఆమెను పరిచయంచేస్తూ ఆమె సంస్కృతం, హిందీ, కన్నడం భాషలలోనేకాక వ్యాయశాస్త్రంలో కూడా పరిపూర్ణ పాండిత్యం సాధించుకున్న మహిళారత్నమన్నారు.

శ్రీమతి డా. సరోజినీమహిషి (కేంద్ర పౌరవిమానయాన, ఉపమంత్రిణి) తమ ప్రారంభోపన్యాసం (ఇంగ్లీషు)లో "అనేక విధాలుగా ఒకరు తమను వ్యక్తం చేసుకోవచ్చు. అది సాహిత్యంద్వారా జాగా వుంటుంది. రచయితలు చాలా తక్కువ. అందుకు కారణం శాస్త్రియంగా అన్వేషించాలి. అవకాశం వుంటే యింకా ఎక్కువమంది వుండగలరు.

రచయిత కేవలం పుస్తకమాత్రంగాకాక అనుభవపూర్వకంగా సాంఘిక, ఆర్థిక, సాహిత్యానికి సంబంధించిన వ్యవహారాలను వ్యక్తం చేసినప్పుడు అది యితరులను చాలామందికి ఉద్దేశకరగగలదు.

వరుణ, రుద్ర మొదలగువారిని ఇదివరలో ప్రార్థించేవారు. వారిని బ్రహ్మ వారినడగేనేవారు. ఇటీవిటి కాలంలో అనేకమంది స్త్రీలకు గార్గి, మైత్రేయి కాత్యాయని మొదలైన వారిపేర్లు కనిపిస్తాయి. వారివాదనలు వినిపిస్తాయి. ఆ వాదనలలో కేవలం భావుకతనవల్ల శాశ్వతశాంతి కలుగదు అని స్పష్టం చేశారు.

బుద్ధయుగంలో జైనవాదం బాగా వ్యాపించిన సమయంలో కూడా స్త్రీలు చాలామంది మంచిపాత్రలు నిర్వహించారు. రామాయణంలో అనేక స్త్రీపాత్రలు వ్యక్తమయాయి. వాల్మీకి కౌశల్యను మంత్రవిదిగా వర్ణించారు.

రాముడు అడవిపాలే సీత రాజ్యపాలన చేస్తుంది అని వాల్మీకిమహర్షి చెప్పారు. దాని పితకూడా అడవికి వెళ్లింది. పాయంకాలం వచ్చింది, సంధ్యావందనం చేయటానికి సీత యీ నదితీరానికి వస్తుంది అని ఆంజనేయస్వామి అన్నారు. అందువల్ల కొందరికి ప్రత్యేక అర్హత వుంది సంధ్యావందనం చేయటానికి. అందువల్ల స్త్రీలకు సమానహక్కులు కేవలం సిద్ధాంతంగానేకాక ఆచరణలోకూడా ఒకప్పుడు వున్నాయి.

ఒక రచయిత భావం కేవలం ఎవరో ఆజ్ఞ ప్రకారంగాని, చేయాలని అనుకున్నప్పుడు గాని పరిపూర్ణంగా వ్యక్తంకాదు. కాస్త వ్యాధ యుం ఉత్పన్నంలో పార్థివోయినప్పుడు భావం పొరలిస్తుంది. స్త్రీకి సమానహక్కు వుందని బుజువు చేయటానికి రామాయణం నుండి అనేకోల్లేకాలు అనర్గళంగా పల్కించి వ్యాఖ్యానించారు.

కొన్ని కారణాలవల్ల స్త్రీలు మతవిధుల నిర్వహించటానికి అవరోధాలు కలిగాయి. ఆమె మాతృదేవతగా రూపొందినప్పుడు పిల్లల ఆధ్యాత్మ అభివృద్ధి సాధించగలిగింది. ఆమె విద్యలేక అజ్ఞానంలో వున్నప్పుడు యితర అనేక సందర్భాలలోనే స్త్రీకూడా పురుషుని గర్వసంపదలాగా భావించబడింది. స్త్రీలకున్న హక్కులను ఒక ఉపద్రవం వచ్చినప్పుడు మాత్రమే పురుషులు స్వాధీనం చేసుకోవచ్చు. మతవిధులు నిర్వహించటానికి భార్యాబదులు మరొకరిని ప్రత్యామ్నాయంగా పనిచేయగింపచేయవచ్చును. భర్తబదులు పుత్రుడు ప్రత్యామ్నాయంగా ఎన్నదని పనిచేయగింపబడకూడదు. కొడుకు లేటు కుమారైకు కూడా ఆస్తిలో భాగం వుందని వేదంలో వుంది. ఎటువంటి వాడైనా కొడుకు అయినంత మాత్రాన ఆస్తిలో భాగం పొందగలుగుతున్నాడు. స్త్రీకి ఆచరణలో అటువంటి అవకాశం లేకపోటంలో సాహిత్యపరంగా స్త్రీలు తమ భావాలను వ్యక్తం చేయటానికి వంతో ప్రయత్నిస్తున్నారు. స్త్రీ పురుషులిద్దరు తమ స్వభావాలవల్లగాని, పురోహితుడిద్వారాగాని సాధించుకోగలరు. ద్వైతభక్తి, అద్వైతభక్తి ద్వారా స్త్రీలు తమ వ్యక్తిత్వాన్ని నిరూపించుకున్నారు. సీతవంటి స్త్రీ రత్నం భగవంతుని తమ భక్తుగా భావించింది. తమని భగవంతునిగా భావించుకోక తప్పనంతగా వారిని భావించారు. ద్వైతభక్తి, అద్వైతభక్తి యీ రెండే మార్గాలు న్నాయి. స్త్రీ తమను వ్యక్తం చేసుకోవాడానికి మొట్ట, దమ్మక్కల పాటలను స్త్రీకవయిత్రులు అన్నారు. సంస్కృతంలో రచించిన గథా సప్తశతి, తెలుగులోనూ కూడా వున్నారు. సీమాంధ్ర భాషలో రచించినవారు తక్కువ నరసింహపాదులు. కాని ప్రాంతీయ భాషలో రచించినవారి అంతర్యమూ గొప్పదే.

పరిపూర్ణమైన సత్సంప్రదాయం ఉందన్నారు. సిబ్బంది కాలనీ పరిశుభ్రత విషయం మరోదాని కది తీసిపోదని యిటువంటి కృషికి తగినంత ధనం రైల్వే శాఖ ఖర్చు చేస్తోందన్నారు. సిబ్బందిని చైతన్య వంతం చేయటానికి ఈ ప్రొజెక్టరు చాలా అవసరం అని దాన్ని సక్రమంగా వినియోగించుకో గలరని ఆశించారు.

శ్రీ ఛాఫర్ వందన సమర్పణ చేస్తూ ఇంత వరకు రంగస్థలంతెడియాల ద్వారానే సిబ్బందికి ప్రబోధం చేస్తున్న విజయవాడ డివిజన్ యొక్క తెరమీదటన ఉత్తేజ కార్యక్రమాన్ని నిర్వహించ గలదన్నారు. డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ ఆర్. శ్రీనివాసన్ కూడా సభకు హాజరైనారు.

ప్రధాని ప్రకటనవల్ల పరిస్థితి మెరుగైంది

విద్యామంత్రి పీ.వి. ప్రకటన

బొంబాయి, మే 2 : తెలంగాణా సమస్యపై ప్రధాని ప్రకటించిన అన్ని సూత్ర ప్రణాళికవలన ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి మెరుగుపడినట్లు రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ పీ.వి. నరసింహారావు చెప్పినట్లు అన్నారు.

తెలంగాణా సమస్య పరిష్కారానికి తీసుకున్న కృషి గురించి సభ్యులకు వివరంగా తెలుపుతూ యు.పి.ఎ. విలేకరితో ప్రసంగిస్తూ శ్రీ నరసింహారావు అన్నారు. తీసివేత ప్రకటనలో సూత్రం పట్టి త్వరలో ప్రశాంత పరిస్థితి నెలకొనగలదని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితి నెలకొన్న తరువాత ప్రధాని ఆంధ్రప్రదేశ్‌కు సందర్శించే అవకాశం ఉన్నదనికూడా విద్యా మంత్రి అన్నారు.

మరాఠీ నిబంధనలు చెల్లవని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు పరిణామాలను పరిశీలించవలసిన కేంద్రం నియమించిన నాలుగు సంఘం ఎదుట రాష్ట్రప్రభుత్వ వాదనను వినిపించడానికి శ్రీ నరసింహారావు రాష్ట్ర ప్రభుత్వ అటార్నీ జనరల్ శ్రీ రామచంద్ర రెడ్డిలో కలసి బొంబాయి వచ్చారు.

నాలుగు నివారణ సంఘంలో శ్రీ ఎం.సి. సెతల్వాడ్, భారత అటార్నీ జనరల్ శ్రీ నీలేకణే సభ్యులుగా ఉన్నారు.

జూన్‌లో తెలంగాణా పాఠశాలల్లో పరీక్షలు

విద్యార్థులకు వీలుగా ఉండేందుకు తెలంగాణా ప్రాంతంలోని పాఠశాలల్లో జూన్‌లో పరీక్షలు జరపాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు శ్రీ నరసింహారావు తెలియజేశారు.

బొంబాయిలో ఉండగా మహారాష్ట్ర విద్యామంత్రిని ఆయన కలుసుకొనగలరని భావిస్తున్నారు.

మెరారీ కుటుంబం ఆస్తులపై వివరణ

రాజ్యసభలో భూపేష్‌గుప్తా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 2 : శ్రీ మొరార్జీదేశాయ్ వ్యక్తిని ఆరోపణకు విలేఖరిగా ఎలా నిరూపించారని శ్రీ గుప్తా ప్రశ్నించారు.

ఈ బిల్లు వలన సంపద కేంద్రీకరణను వ్యక్తి బరుగకుండని తాము భావించటం లేదని మాజీ కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి.టి.డి. సింగ్ అన్నారు.

భారతదేశం అర్థికంగా స్వాతంత్ర్యం కలిగివున్నదని చెప్పలేమని నామినేటెడ్ సభ్యుడు శ్రీ జోషీఅల్వా అన్నారు.

పంజాబ్‌లో పోలీస్ స్టేషన్‌పై నక్సలైట్‌ల దాడి

అధికారి ధ్రువీకరణ

చండీఘర్, మే 2 : పంజాబ్‌లోని గ్రామం 'చామ్‌కౌర్ సాహెబ్' పోలీసు స్టేషనుపై బుధవారంనాడు దాడి చేసినది నక్సలైట్‌లే నన్నది రూడి అయింది. ఈ నక్సలైట్‌లు పోలీసుస్టేషనుపై దాడిచేసి, ఒక పోలీసును గుండెల్లో తుపాకి పెట్టి కాల్చారు.

ఈ దాడి వివరాలు ఇంకా అందవలసి ఉన్నా నాటి దాడిలో అనేకులు సాయుధులై దాడి చేశారని, వారు నక్సలైట్‌లేనని రూడిగా తెలియవచ్చింది.

ఏప్రిల్ 30 నాడు సాయుధులైన వీరు పోలీసుస్టేషనుపై దాడి చేయగా అక్కడగల కర్రిమంది పోలీసులే వారిని ధీరోచితంగా ఎదుర్కొని పోరాడారు.

ఒక కానిస్టేబుల్‌కు తలకాయమీద తుపాకి దెబ్బ తగిలింది. అతను అసువత్రిలో కోలుకుంటున్నాడు. పంజాబ్ ప్రభుత్వం ఈ పోలీసు స్టేషనులోని సిబ్బందికి ప్రమోషన్‌లు, సగటు బహుమతులు ప్రకటించింది.

పంజాబులో రూపార్, హోషియార్‌పూర్, లూధియానా, జలంధర్ జిల్లాలలో పోలీసులకు హెచ్చరిక చేయటం జరిగింది.

భారత్‌కు థాయ్‌లాండ్ బియ్యం

75 వేల టన్నుల దిగుమతికి ఏర్పాట్లు

బాంగ్‌కాక్, మే 2 : ప్రభుత్వ స్థాయిలో 75 వేల టన్నుల బియ్యం కొనుగోలు చేసేందుకు భారతదేశం థాయిలాండ్‌లో ఒక ఒప్పందం కుదుర్చుకున్నది.

ఈ ఒప్పందంమీద భారతదేశం తరపున రాయబారి శ్రీ నారాయణన్, థాయ్‌లాండ్ తరపున ఆ దేశం విదేశీవాణిజ్యం డైరెక్టర్ జనరల్ శ్రీ నామ్‌పూన్‌వారు సంతకాలు చేశారు.

ఈ బియ్యాన్ని సుమారు 20 వేల టన్నుల చొప్పున నెలలో సంపూర్ణం. మొదటి సారి మే నెల మధ్యలో సరుకు నౌకలు ఎత్తుతారు.

ఏ ధరకు ఈ బియ్యం కొనుగోలు చేస్తున్నారో వెల్లడికాలేదు.

గర్భస్రావాల బిల్లు

పార్లమెంటు పచ్చే సమావేశంలో ప్రతిపాదన

మద్రాసు, మే 2 : వైద్య సహాయంతో జరిగే గర్భస్రావాలను చట్టబద్ధం చేయడానికి సంబంధించిన బిల్లు పార్లమెంటు పచ్చే సమావేశంలో ప్రవేశపెట్టబడుతుందని, రాష్ట్రాలు దీనికి ఈ వరకే అంగీకారం తెలిపినవని, కేంద్ర ఆరోగ్య శాఖ సహాయమంత్రి డాక్టర్ చంద్రశేఖర్ నిన్న ఇక్కడ తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ యుజమాన్యాన గల శస్త్రచికిత్సా పరికరాల కర్మాగారం కార్మికుల సభలో ప్రసంగిస్తూ, కుటుంబ నియంత్రణ కార్యక్రమం ప్రారంభమైన తర్వాత దేశంలో మొత్తం 60 లక్షల మంది స్టెరిలైజేషన్ చేయించుకున్నారని, ఇందులో 1968—69 15 లక్షల మందికి స్టెరిలైజేషన్ జరిగిందని చెప్పారు. 30 లక్షలమంది వివాహిత స్త్రీలు లూప్‌లు వేయించుకున్నారని, అందులో ఈ ఏడాది లూప్‌లు వేయించుకున్నవారు 4,48 వేలని ఆయన వివరించారు.

10 లక్షల మంది వివాహిత పురుషులు కుటుంబ నియంత్రణ పరికరాలు ఉపయోగిస్తున్నారని ఆయన తెలిపారు.

దేశంలో జననరేటు ప్రస్తుతం ఏటా వేయికి 40 చొప్పున ఉన్నదని, దీనిని 1974 నాటికి వేయికి 28 కి తగ్గించడానికి కృషి జరగాలని ఆయన అన్నారు. కుటుంబ నియంత్రణ కార్యక్రమం అమలుకు 3 వందలకోట్ల రూపాయలు ఖర్చుకు ప్రణాళిక సంఘం ఆమోదించిందని ఆయన వెల్లడించారు.

కొన్ని రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో విజయం సాధించడం, ఫలితంగా పార్లమెంటులో దాని స్థానాల తగ్గుదల సంభవించడానికి సంబంధించిన సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, రాజ్యాంగ సవరణవల్లనే ఈ సమస్య నివారణ సాధ్యమన్నదే తమ అభిప్రాయమని ఆయన అన్నారు.

పాక్ హైకమిషనర్‌తో బెంగాల్ ముఖ్యమంత్రి చర్చలపై నివేదిక

కలకత్తా, మే 1 : పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ, ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసులు గత వారంలో కలకత్తాలో పాకిస్తాన్ హైకమిషనర్‌తో జరిపిన చర్చల గురించి ఒక నివేదిక పంపవలసిందిగా భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినదని అధికార ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ తెలియజేశారు.

చెరుకు రైతులకు మేనెల ఆఖరుదాకా నీటి సరఫరా

నీటి పారుదలశాఖ అధికారుల హామీ: మంత్రి తిమ్మారెడ్డి ప్రకటన

గన్నవరం, మే 2 : రైతులకు సరైన ప్రయోజనం చేకూర్చేందుకు వ్యవసాయశాఖ అధికారులు రెవెన్యూ సహకారు, పల్లికువర్క్స్ శాఖల మధ్య సంధాన కర్తలుగా వ్యవహరించాలని నీటి యిక్కడ చెరుకురైతుల సమస్యల గూర్చి అధికారులు, సంచదారమిల్లుల ప్రతినిధులు, చెరుకు ఉత్పత్తిదారుల ప్రతినిధుల సంయుక్త సమావేశంలో రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి సూచించారు.

రైతులుకూడా తమ సమస్యల గూర్చి వివరాలు సేకరించి ఒక అనుభవజ్ఞుడైన రిటైర్డు అధికారి ద్వారా వివిధ శాఖాధిపతులను, మంత్రులను కలుసుకుంటూ తమ పనులు చక్కపెట్టుకోవాలని విజ్ఞప్తిచేశారు.

ఏ పంటకు, ఏ సమయంలో ఎంత నీరు అవసరమో ఏ సమయంలో ఎన్ని యంకరాల పంటకు నీరు అవసరమో సరైన వివరాలు లేనందువల్ల ప్రస్తుతం కొన్ని వేల యంకరాలలో పంట పండించే అవకాశం లేకుండా పోతోందని యిటువంటి పరిస్థితి యిటీవల యాదృచ్ఛికంగా తాము గమనించగల్గినందువల్ల తగిన సమయంలో అవసరమైన నీరివ్వటం చేసి అదనపు భూమిని సాగులోకి తీసుకురావటం సాధ్యమయిందని ఆయన తెలియచేశారు.

నీటిసరఫరా

కృష్ణాజిల్లాలోని ఉయ్యూరు, పల్లపల్లి, పందిరాళ ఫ్యాక్టరీలో మే 9వ తేదీలోగా 33 వేల టన్నుల చెరకు "క్రష్" చేయవలసి వుందని, యీ సంవత్సరంలో నిల్వ యుజమానులకు చెరుకు ఉత్పత్తిదారులకు సంప్రదింపులు జరుగుటలో ఆలస్యం అయిన కారణంగా 11 శాతం అనగా 55 వేల టన్నుల చెరకు మిగిలి పోయిందని కంట్రాక్టర్లు చేరని మరో 10 వేల టన్నులు కలిపి మొత్తం 65 వేల టన్నులు చెరుకు యింకా "క్రష్" చేయవలసివుంది అందుకు 20 రోజులప్పటి సమయమని అందువల్ల యీ నెల ఆఖరు వరకు చెరుకు పంటకు నీరు సరఫరా చేయవలసిందిగా అర్థించారు. నీటిపారుదల శాఖ అధికారులు నీటిపారుదల మంత్రితోనూ సంప్రదించి అందుకు అంగీకరించారని.

మంత్రిగారికి నివేదించారు. ఈ ప్రవాహాన్ని నివారించాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఆల్కహాలు-కాపుసారా

ఈ చెరుకు నీళ్లుల్దాల్వారా ఆల్కహాలు చేసే విషయంలో ఒక గ్యాలన్ ఆల్కహాలు ఖరీదు రు: 1.10 అని దాన్ని కాపుసారాగా తయారు చేయటానికి మరో రెండు గ్యాలన్లనీరు కలపార్సివుందని అన్నారు మొత్తం 3 గ్యాలన్లు అనగా 18 సీసాల కాపుసారా తయారు అవుతుందని సీసా రు: 2లు చొప్పున రు: 1.10 పైసల ఆల్కహాలుతో 36 రూపాయల కాపుసారా తయారు కాగలదని, యీ చర్చల సందర్భంలో ప్రస్తావన వచ్చింది.

ఈ చర్చలలో అధికారులు జిల్లా అదనపు కలెక్టరు శ్రీ టి. రామారావు సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ గోపాల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీయుతులు రామచంద్రారెడ్డి, ఎం. సత్యనారాయణమూర్తి, వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ సత్యనారాయణ జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీ అప్పలనాయుడు రాష్ట్ర డిప్యూటి "కేన్" కమిషనరు శ్రీ ఇ. జగన్నాథరావు సంచదారమిల్లు ప్రతినిధులు శ్రీ గురుస్వామి (ఉయ్యూరు ఫ్యాక్టరీ), శ్రీ చలపతిరావు (పల్లపల్లి ఫ్యాక్టరీ) చెరుకు ఉత్పత్తి దారుల ప్రతినిధులు శ్రీ మల్లెల సత్యనారాయణ చెరుకు అభివృద్ధి సంఘాల అధ్యక్షులు శ్రీ పి. శివరామకృష్ణయ్య, కలపాల సూర్యప్రకాశరావు, ఎం. ఆంజనయ్య, పార్లమెంటు సభ్యులు శ్రీ ఎం. అంజయ్య జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ కె. కృష్ణారెడ్డి కార్యదర్శి శ్రీ వై. వెంకటేశ్వరరావుగారలు పాల్గొన్నారు.

ఇబ్రహీం పట్టణం హనుమాన్ జంక్షనులో 1250 టన్నుల ఉత్పత్తి చేసేసంచార ఫ్యాక్టరీ నిర్మాణం ప్రభుత్వ పరిశీలనలో వున్నదని చెరుకు అభివృద్ధిమండలి అధ్యక్షులు శ్రీ మల్లెల సత్యనారాయణరావు ఆంధ్రపత్రిక ప్రతినిధితో చెప్పారు.

పంజాబ్‌లో రూపార్, హోషియార్‌పూర్, లూధియానా, జలంధర్ జిల్లాలలో పోలీసులకు హెచ్చరిక

పంజాబులో రూపార్, హోషియార్‌పూర్, లూధియానా, జలంధర్ జిల్లాలలో పోలీసులకు హెచ్చరిక చేయటం జరిగింది.

పోర్టు కార్మికుల సమ్మె

పోర్టు కార్మికుల సమ్మె ఈ రోజు కూడా కొనసాగింది. ఈ సమ్మెవల్ల ఓడరేవులో సరుకు రవాణా పూర్తిగా స్తంభించిపోయింది.

గ్రామోద్యోగులు ఉద్యమం ఉపసంహరించే సూచన

మంత్రితో జరిపిన చర్చల ఫలితం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 2 : ఆంధ్ర ప్రాంతంలోని గ్రామాధికారులు జరుపదలచిన సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ఉపసంహరించుకొనాలని ఈనెల 5వ తేదీన జరుగనున్న గ్రామాధికారుల సంఘ సర్వసభ్య సమావేశంలో నిర్ణయించగలరని తెలుస్తున్నది.

రెవెన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు పంపిన అప్పీలును పురస్కరించుకుని ఆంధ్ర గ్రామోద్యోగుల సంఘ ప్రతినిధివరం నేడు మంత్రిని ఆయన నివాస భవనంలో కలుసుకుని సహాయ నిరాకరణ జరపాలని నిర్ణయించడానికి దారితీసిన పరిస్థితులను వివరించారు. తమ సంఘం కోరుతున్న రనీసి కోర్కెలను వారు మంత్రికి వివరించారు.

ప్రతినిధివర్గం చెప్పిన అంశాలను మంత్రి సావధానంగా విని వారి సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం తాయంకుల్లో కృషి చేయగలదని, అందుచేత ఉద్యమం విరమించాలని కోరినట్లు తెలుస్తున్నది.

చర్చలలో గ్రామాధికార్ల సంఘం తరపున శ్రీ బి. నాగేశ్వరరావు (అధ్యక్షులు), శ్రీ సత్యనారాయణ (ప్రధాన కార్యదర్శి) శ్రీ జి.ఎం. వెంకటరావు (సంయుక్త కార్యదర్శి) శ్రీ బి. వెంకటరాజు, శ్రీ ఎల్ చంద్రశేఖరం పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి శ్రీ కృష్ణస్వామిరావు, ఆపరార్థదర్శి శ్రీ ఎస్. రాయుడు, లిస్టెంట్ కార్యదర్శి శ్రీ అళ్వర్దనారాయణ పాల్గొన్నారు.

నాలుగేళ్ల తర్వాత రాజకీయాలకు స్వస్తి

నిజలింగప్ప ప్రకటన

బెంగుళూరు, మే 2 : కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప నాలుగేళ్ల అనంతర రాజకీయాలనుండి నిష్క్రమించారు.

70వ పడి పడ్డ తరువాత ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారని శ్రీ నిజలింగప్ప సోదరుడు చెప్పారు. శ్రీ నిజలింగప్ప ప్రస్తుతం 66 సంవత్సరాలు. తమిళంలో మద్రాసులోనూ పని చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

ముఖ్యమంత్రితో రామచంద్రారెడ్డి సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 2 : శ్రీ వి. రామచంద్రారెడ్డి, ఇన్చార్జి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గారితో సమావేశంలో కలుసుకున్నారు.

ఆకాశవాణి

తేలుగులో వార్తలు : ఉ. 7.00 సా. 1.50, రా. 7.00. ఆంగ్లంలో వార్తలు : ఉ. 6.40, 8.15 మ. 1.30, సా. 6. రా. 9.00

ఆదివారం, మే 4

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ:—6.30 వందేమాతరం 6.35 భక్తి సంగీతం 7.15 సంగీత శిక్షణ 7.30 అమరవాణి 7.45 సుప్రభాతం 7.55 సూక్తి సుధాకరం 8.30 వార్తా సారాంశం: వయోలిన్.

మ:—12.30 కార్మికుల కార్యక్రమం 1.00 రంగస్థల 1.40 చిత్రసీమ 2.15 తాజావార్తలు 3.00 సంక్షిప్త సంగీత చిత్రం.

సా:—5.55 ప్రధాన వార్తలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామీణులకు 7.15 నేడను వాణి 7.30 లలితసంగీతం 7.45 దేశభక్తి సంగీతం 8.00 నా మనసు పాట 8.15 ప్రముఖుల 8.30 నేటి కార్యక్రమాలు 9.15 రాగం, తానం, పల్లవి. 10.35 జనగణమన.

హైదరాబాద్-బి

కడప (333.3 మీటర్లు)

విశాఖపట్నం (322.6 మీటర్లు)

సా:5.55 నుండి రా: 10.35 వరకు

(283 మీటర్లు)

ఉ:—6.30 వందేమాతరం 6.45 సుమధుర సంగీత 7.00 అంబాదాస్ లాస్టే.

మ:—2.00 చిత్రమాలిక 2.20 సుగమ సంగీత 2.30 బహుళరాగాలు.

సా:—8.00 సర్వం 8.30 అంబాదాస్ లాస్టే 9.00 చిత్రమాలిక 10.00 పాశ్చాత్య సంగీతం 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తి సుధాకర 7.15 సంగీత శిక్షణ 8.30 హార్మోనియం.

మ:—12.30 కార్మికుల కార్యక్రమము 1.00 రంగస్థల 1.40 సినిమా పాటలు 3.00 సంక్షిప్త సంగీత చిత్రం.

సా:—5.30 జోన్ లాస్టర్ 6.55 స్థానిక వార్తలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 శ్రీకృష్ణ రాయబారము 7.15 పాటలు పాడుకుందాం 7.45 దేశభక్తి సంగీతం 8.00 నా మనసు పాట 8.15 చిత్రరంగానికి 9.15 రాగం, తానం, పల్లవి. 10.35 జనగణమన.

మద్రాసు-ఎ

(416.7 మీటర్లు)

ఉ

నక్సలైట్ల చర్యలు: జ్యోతిబాసు ఖండన

వారు అభివృద్ధి నిరోధక శక్తుల ప్రతినిధులని కలకత్తా సభలో విమర్శ

కలకత్తా, మే 2:

విప్లవ వాదులుగా చెప్పుకునే నక్సల్ బరీవాదుల సంఘ వ్యతిరేక కార్యకలాపాలను స్వేచ్ఛ బెంగాల్ ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు నిన్న ఖండించారు నక్సలీ బరీవాదులు ఈ విధంగా వ్యవహరిస్తే ప్రజలు సహించబోరని ఆయన హెచ్చరించారు.

మే దినోత్సవ సందర్భంగా బ్రిగేడు స్క్వేర్ వద్ద జరిగిన బహిరంగసభలో శ్రీ జ్యోతిబాసు ప్రసంగిస్తూ, నక్సలైట్ వేర్పాటువాదం నక్సల్‌బరీవాదుల దాడుల మార్గంగా కొందరు ఇన్స్పిరేషన్లలో నమ్మలేదు అమాయకులయిన ప్రజలు నాయకుడ్డారని, 132 మంది చికిత్సకోసం ఆసుపత్రిలో చేరుబడ్డారని అన్నారు.

భిన్న రాజకీయాలా లేక సంఘ వ్యతిరేక చర్యలా? ఈ చర్యలను నిరోధించడానికి ఒకే ఒక్క రోజా చాలు అని సభవారి హర్షధ్వనాల మధ్య ప్రకటించారు.

నక్సల్‌బరీ వాదులు భంగపాటుతెచ్చుకోవడంలో ఎన్నికలలో నక్స సంఘటన ఓటమికి, కాంగ్రెస్ విజయానికి కృషి చేశారని వారు మే దినం వురేగింపు జరుపుకోవడం ఎవరికీ లక్ష్యం కాదని, కాని శాంతియుతంగా జరుగుతున్న వురేగింపుపై దాడి చేయడంలో ఏ మాత్రం సమంజసం లేదనిఅయనన్నారు. వారు విప్లవ కారులుగా ప్రకటించుకొన్నారు. కాని నిజానికివారు. అభివృద్ధి నిరోధక శక్తుల తొత్తులు అని ఆయన చెప్పారు.

నక్ససంఘటన ప్రభుత్వాన్ని చికాకు పరచడానికి కుట్ర జరుగుతోందని ఆయన అన్నారు. క్రితంసారి కొందరు శాసనసభ్యులను కొనివేయడానికి కుట్ర జరిగిందని, ఈసారి సంఘటనహెచ్చువేజాలిటీగా గిడ్డిపాడడంతో సాధ్యం కాలేదని అందువేత కొత్త ఎత్తులు తున్నారని ఆయన చెప్పారు,

మేము ఏ విధమైన గొడవలూ కోరడం లేదు కాని కేంద్రం కోరినట్లయితే ప్రజలు ఆ సవాలుకు ఎదుర్కోగలరు అని ఆయన అన్నారు.

కార్మికమంత్రి శ్రీ కృష్ణపాదఘోష మాట్లాడుతూ విప్లవకారులుగా చెప్పుకొంటున్నవారు చేతి పాకుల తొత్తులని అన్నారు.

సంఘర్షణ వివరాలు

నక్సల్‌బరీవాదులకు, జక్యసంఘటన అనుయాయులకు మధ్య నిన్న మధ్యాహ్నం పెద్దా సం ప్రాంతంలో సంఘర్షణ జరిగింది. 200 మంది గాయపడ్డారు. 50 మందికి తీవ్ర గాయాలు తగిలాయి. ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు అనేకాస్త్రాలు ప్రయోగించారు. సంఘర్షణలో రాళ్లు, సోడా సీసాలు, కర్రలు బాణసంచా విస్ఫులవిడిగా ఉపయోగించారు.

కారంగీ ప్రాంతంలో ఒక ట్రాముకారుకు ప్రదర్శకులు నిప్పు పెట్టారు. ఒక కారు సభ్యులు కాలుపూర్తిగా నాశం చేశారు.

పోలీసులు నిన్నర్రాత్రివరకు ఎవర్నీ అరెస్టు చేయలేదు.

తిరుపతి పురపాలక సంఘం ఎన్నికల ఫలితాలు

తిరుపతి, మే 2: తొమ్మిది సంవత్సరాల అనంతరం తిరుపతి పురపాలక సంఘానికి ఎన్నికలు ఏప్రిల్ 28 న జరిగాయి. 29, 30 తేదీలలో లెక్కింపు పూర్తి అయింది. 20 జనరల్ స్థానాలు, 2 మహిళా రిజర్వు స్థానాలు, ఒక షెడ్యూల్ కులం స్థానం ఉంది. జనసంఘం మినహా రాజకీయపార్టీల అభ్యర్థులను నిలబెట్టలేదు. జనసంఘం ఏడుగురు అభ్యర్థులను పార్టీ టికెట్ పై నిలబెట్టింది. వారంతా ఓడిపోయారు. డిపాజిట్లు కూడా దక్కలేదు.

పోటీ చేసిన వారిలో 28 మందికి ధరావతులు రాలేదు. కొంతమంది అభ్యర్థులకు 5, 8 ఓటే వోట్లు వచ్చాయి. ఒక అభ్యర్థికి ఒక వోటు కూడా రాలేదు.

ఈ దిగువ అభ్యర్థులు ఎన్నికయినవారు: ఓటమిచెందిన వారి పేర్లు (జనరల్) వి. వెంకటముని సెట్టి. రెండవవార్డు (జనరల్) చిట్లా శ్రీరాములు, (మహి) మునిరత్నమ్మ. మూడవవార్డు చిత్తూరు రాజుకృష్ణ 4 వ వార్డు శిరిగిరి రామానుజులు.

5 వ వార్డు: బస్వా శీతారామయ్య, 6 వ వార్డు: దమ సుబ్బయ్య, 7వ వార్డు: షేక్ బాదర్‌భాషా 8 వ వార్డు వి. మునిస్వామి రెడ్డి, 9 వ వార్డు: గాదిరెడ్డి గురవారెడ్డి 10వ వార్డు జె. ఆర్. వెంకటాచలయ్యర్ 10 వ వార్డు సురభి నరసింహమూర్తి 12 వ వార్డు తిరుమల సెట్టి మునిరామయ్య, 13 వ వార్డు: పి. ఎస్. రామయ్య (మాజీ చైర్మన్) 14వ వార్డు: పల్లిపేడు రఘునాథరెడ్డి 15 వ వార్డు పి. మునిస్వామిరెడ్డి, 16 వ వార్డు పి. మునిరెడ్డి (మాజీ చైర్మన్) 17 వ వార్డు: టి. కృష్ణయ్య, 18 వ వార్డు: పి. ఎస్. గురవారెడ్డి (మాజీ చైర్మన్)

—:o:—

బూట్ ప్యూర్ డ్రగ్ కంపెని ప్రారంభోత్సవం

విజయవాడ, మే 2 : దేశ అవసరాలకు అంతా సరిపోయే 'ఇన్‌సులిన్' ఉత్పత్తిచేసే యంత్రాంగంగల ఫ్యాక్టరీ భారతదేశం మొత్తానికి 'బూట్ ప్యూర్ డ్రగ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ మాత్రమేనని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఆర్. ఎస్. డి నిన్న సాయంత్రం ఇక్కడ కంపెనీ విక్రయ డిపోకు ప్రారంభోత్సవం చేస్తూ ప్రకటించారు.

బొంబాయిలోని తమ కంపెనీ ఫ్యాక్టరీ ఒ.టి.సి. మందులు, పశువుల ఆరోగ్యానికి అవసరమయినవి ఉత్పత్తి చేస్తున్నదనీ, ఈ కృషిని ఇంకా విస్తృతం చేయాలనే పథకాలు చేపట్టారు అని శ్రీ డి వివరించి చేశారు.

వర్తకరోగానికి, వైద్యరంగానికి కంపెనీ తయారుచేసినవాటిని సమర్థవంతంగా, నష్టరంగా సరఫరా చేయాలనే ఉద్దేశంలోనే ఇక్కడ ఈ విక్రయశాల ప్రారంభం అయిందని అయన వివరించారు. ప్రతి ఇంటికీ అవసరమైన బర్నాల్, డ్రాప్లిన్, స్పిరిటుక్కు, పౌడర్, ఇన్‌సులైన్, పురాలైడ్, డైజెనన్ మొదలయినవి ఈ విక్రయశాలద్వారా సరఫరా అవుతాయని ఆయన తెలియజేశారు.

ప్రాంతీయ అమ్మకం శాఖ మేనేజరు శ్రీ ఎ.టి. కుర్లైన్ వందనసమర్పణ చేశారు.

—:o:—

కాకినాడ, మే 2 : శ్రీ రామదాసుమోటారు ట్రాన్స్పోర్టు ప్రయివేటు లిమిటెడ్‌సంస్థ మేనేజరు శ్రీసర్కారు సంకటేశ్వరరావును రెండు సంవత్సరముల పాటు హైదరాబాద్—విజయవాడలోని అశోకాలా స్టేషన్‌లో పరిశీలన (ప్రబేషనులో నడపబడుతున్న రిజర్వేషన్ డైరెక్టరు శ్రీ పి. బాబు (బ్యాంగ్లూరు హైదరాబాద్‌వారు నియమించారు.

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ & ఎడ్యుకేషన్

నేషనల్‌ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్‌అండ్ ఎడ్యుకేషన్, ఇ-16 గ్రేటర్ కైలాష్- I, న్యూఢిల్లీ—48 కు ఈక్రింది పోస్టులకు అనుభవజ్ఞులు కోరబడుతున్నారు.

ప్రొఫెసర్/అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ హెల్త్ అండ్ ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్ :—

జీతం నెంబ్ర ఒకటి, జీతం రు. 1300—1800/రు.900—1300. అర్హతలు: ఎం.బి.బి.ఎస్‌తో క ఎం.డి. (మొదటి లేక రెండవ తరగతి) ముఖ్యముగా వుండవలసినవి. (1) డి.పి.హెచ్. ఎం. పి. హెచ్. లేక ఎడ్యుకేషన్, ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్ / హెల్త్‌కమ్యూనికేషన్‌లో పోస్టు మాస్టర్ స్థాయి (2) హెల్త్ ఎడ్యుకేషన్‌లో డిగ్రీ/డిప్లమా. (3) హెల్త్ ఎడ్యుకేషన్/టీచింగ్/రీసర్చ్‌లో పదినంబత్సరాల అనుభవము.

ప్రొఫెసర్/అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెయినింగ్.

జీతం నెంబ్రా: ఒకటి. జీతం రు 1300 1800/రు.900—1300. అర్హతలు: ఎం. బి.బి.ఎస్.ముఖ్యముగావుండవలసినవి: ఎం.డి./ఎం ఎస్. లేక సమానమైనది. అనుభవము వైద్య విద్యారంగములో కనీసము 10 సంవత్సరముల అనుభవము అందులో మూడు సంవత్సరాలు ప్రొఫెసరు/అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేసి యుండవలెను.

అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ నర్సింగ్.

జీతం నెంబ్రా: ఒకటి జీతము రు. 900—1300 అర్హతలు: పబ్లిక్ హెల్త్ నర్సింగ్ డిప్లమా (ఆనర్స్) / నర్సింగ్, ముఖ్యముగా వుండవలసినవి: నర్సింగ్‌లో మాస్టర్సు డిగ్రీ ఎం. పి. హెచ్.లో స్పెషలైజేషన్‌తో సోషియాలజీ లేక పబ్లిక్ హెల్త్ లేక ఎం.పి.హెచ్. అనుభవము : టీచింగ్ పోస్టులో లేదా పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఒక దాంట్లో కనీసం 7 లేక అంతకుమించి టీచింగ్ ఎడ్యుకేషన్/రీసర్చ్ అనుభవము.

అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ ఫీల్డ్ సర్వీసెస్.

జీతం నెంబ్రా: ఒకటి. జీతం రు. 900—1300. అర్హతలు: ఎం.బి.బి.ఎస్. లేదా ఎం.పి.హెచ్. అనుభవము వృత్తిలో కనీసము ఆరు సంవత్సరాల అనుభవము. సరియయిన పి. ఆర్. డి. పరిశోధన మరియు ఆరోగ్య సేవలు / ఆరోగ్య పరిపాలన మరియు యాజమాన్యం. పబ్లిక్ హెల్త్ ప్రాక్టీషనర్లకు మధ్యలో ఆసక్తి లేదా ఎడ్యుకేషన్ అండ్ ట్రెయినింగ్‌లో ప్రావీణ్యత ప్రొఫెసరు లేక బోధన లేక ఆస్పత్రులు మరియు పబ్లిక్ హెల్త్ ఆఫీసర్సు లేక పబ్లిక్ హెల్త్ ఆఫీసర్సుగా పనిచేసి యుండవలెను.

అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ ఎన్వైరాన్‌మెంటల్ హెల్త్.

జీతం నెంబ్రా: ఒకటి. జీతం: రు.900-1300. అర్హతలు: సర్టిఫికేట్ యూనివర్శిటీలలో కనీసం ఇంజినీరింగ్‌లో డిగ్రీ లేక సమానమైన అర్హత. ముఖ్యముగా వుండవలసినవి. పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్/కాలుష్య ఇంజినీరింగ్‌లో గుర్తింపబడిన పబ్లిక్ సంస్థలో ప్రాక్టికల్ అనుభవము. ఇందులో పబ్లిక్ హెల్త్ కార్యక్రమాలు కూడా నిర్వహించి యుండవలెను.

అసిస్టెంటు ప్రొఫెసర్ ఆఫ్ ఎపిడెమియాలజీ.

జీతం నెంబ్రా: ఒకటి. జీతం రు. 590—900, అర్హతలు ఎం.బి.బి.ఎస్. ముఖ్యముగా వుండవలసినవి: DMCW DCH/DPH MPH/MGH పరీక్షలు/ లేక డిప్లొమా గ్రాడ్యుయేషన్ ఎం.పి.హెచ్.మరియు ఎమ్.పి.లో టీచింగు, రీసర్చులో కలుపుకొని ఇరవై సంవత్సరాల అనుభవము.

అసిస్టెంటు ప్రొఫెసర్ ఆఫ్ ఎడ్యుకేషన్ & ట్రెయినింగ్(నాన్-మెడికల్)

జీతం నెంబ్రా: ఒకటి. జీతం రు. 590 -- 900. అర్హతలు: ఎం. ఎ.(మొదటి లేక రెండవ తరగతి) ముఖ్యముగా వుండవలసినవి. (1) ఎడ్యుకేషన్/మాస్ కమ్యూనికేషన్ / జర్నలిజం /సోషియల్ సర్వీస్ /పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ / పబ్లిక్ రిలేషన్సులో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా. పారా మెడికల్ (ట్రెయినింగ్ లేక ఎడ్యుకేషన్ లేక అక్షరాస్యత ట్రెయినింగ్‌నందు కనీసం ఐదు సంవత్సరాల అనుభవము.

గమనిక : పై తెలిపిన ఒకటి రెండు జనరల్ ప్రొఫెసర్స్ ఉద్యోగములకు తగిన అభ్యర్థులు లభించని పక్షమున అసోసియేట్ ప్రొఫెసర్లను ఎన్నిక చేయబడుదురు.

నాన్ ప్రాక్టీసింగు అలవెన్సు: మెడికల్ స్పెషలిస్టులు కోరినఉద్యోగములలోని వారికి నాన్‌ప్రాక్టిసింగ్‌అలవెన్సుక్రింద కనీస మొత్తం 150 గరిష్టమొత్తం 400కు మించి నెలకు క్షరకుమించ జీతంలో 25 శాతం లభించెదరు. పి. హెచ్. హెచ్. ఆఫీసర్సు నియమించిన ఒకప్పుడు నాన్ ప్రాక్టిసు అలవెన్సు అనుభవించుచు. ఉద్యోగులు తాత్కాలికము. కాని ఎన్నికైన అభ్యర్థుల ప్రధానంగా రెండేండ్ల పాటు ప్రొబేషనులో నుండవలెను. పైన 1, 3, 6, 7 నంబరులోని భాగాలు పెడ్యూల్డ్ కులములు/తెగలవారికు రిజర్వేషనుగలదు. ఇతరులు వయస్సు సడలింపుకు అర్హులు. ఇతరులు ఇంటర్వ్యూకు పిలువబడుదురు. పూర్తి వివరములు, దరఖాస్తు ఫారములు రిజిస్ట్రార్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ అండ్ ఎడ్యుకేషన్, నం. 16, గ్రేటర్ కైలాష్ 1, న్యూఢిల్లీ—48 వారివద్ద 27 మే 1969 వరకు పొందవచ్చును. దరఖాస్తుఫారము పంపే అభ్యర్థులు ఉద్యోగము చేయు యెడల తమ ప్రస్తుత శాఖ ద్వారా పంపవలెను. ఎక్కువ ఉద్యోగములకు దరఖాస్తు చేయదలచిన అభ్యర్థులు వేర్వేరు దరఖాస్తులు పంపవలెను. అసంపూర్ణమైన దరఖాస్తులు పరిగణింపబడవు. కేవలం ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులకు మాత్రమే ప్రయాణ ఖర్చులు చెల్లించబడును. కేవలం ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులు తమ సర్టిఫికేట్లు తీసుకొనివచ్చి చూపించవలెను. ఇతర వివరములు కావలసిన యెడల ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు.

duv. 550(9)/69

విశాఖ మునిసిపల్ తీర్మానంపై కోర్టువారి ఇంజక్షన్

వడిగడ్డి. తవుడు వగైరాల ఖరీదు వివాదం

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణము, మే 2: విశాఖపట్టణము పురపాలకసంఘం 25 ఏప్రిలులో సమావేశములో రూ 5 లక్షల వ్యయంతో తవుడూ, పిండిబియ్యాలు, వేరుశనగపిట్ట, వడిగడ్డి, పీపుళ్ళు, 501 బాలుసబ్బులూ, పిరలూ, తదితర వస్తువులూ కొనుటకు చేసిన తీర్మానమును రెండవ జిల్లా డిస్ట్రిక్టు మునిసిఫ్, తీర్మానం అమలుజరుపకుండా తాత్కాలిక ఉత్తరవును జారీ చేశారు.

ఈ ఉత్తరువులోవారి శ్రీ జానిపెట్టి సన్యాసిరావు ఏప్రిలులో 25 న పురపాలక సంఘంసైన అంటే, పురపాలక అధ్యక్షుడైన తీర్మానము న్యాయ సమ్మతము కాదని, అందువల్లను పురపాలక సంఘమును తీర్మానము అమలు జరుపకుండ ఉత్తరువులు కోరుతూ దావా వేశారు. దావాలో కోర్టువారు తీర్పు ఇచ్చేదాకా తీర్మానమును అమలు జరుపకుండా తాత్కాలిక ఇంజక్షన్ ఇమ్మనికోరుతూ అప్లికేషన్ ఇచ్చారు.

శ్రీ జానిపెట్టి సన్యాసిరావు వేసిన దావా స్మాల్‌కాజెస్ కోర్టులో ప్రతివాది పురపాలక సంఘం అంటే పురపాలక సంఘ అధ్యక్షులు, వర్తకులే కాకుండా, అనేక పేరులతో వ్యాపారములు చేస్తూన్నారని, ఈ వ్యాపారములన్నీ బంధువులు, కావలసిన, అలనికి పద్దతి ఇచ్చివారి పేర్లలో వున్నాయని ఆపాదించారు. ఇంతేకాకుండా పురపాలక సంఘం కార్యదర్శి, అధ్యక్షుని ప్రోద్బలములో టెండర్లు పిల్చి కొందరి పేర్లలో ఇచ్చారని, ఈ టెండర్లు ఇచ్చినవారిలో కొందరు పురపాలక సంఘ సభ్యుల బంధువులని ఆపాదనలు చేశారు. రూ 5లక్షల కిమ్మర్లులు చూపి ఇచ్చిన టెండర్ల సొమ్ములు రూ 2,50,000లు బజారులో లోకు వ్యాపారస్థుల్ల దొరుకుతాయని—రూ 5 లక్షలు పెంజలుచేస్తూ చేసిన తీర్మానము పురపాలక సంఘమునకు జన బాహుళ్యమును నష్టమని పేర్కొన్నారు.

ఉదాహరణకు ఈ వస్తువుల అమ్మాలంటిన తీర్మానము ప్రకారము ఖరీదులూ—ఇతరులో దొరికే ఖరీదులూ—వీటిమధ్య ప్లైయింటులో జరిపించారు.

తీర్మానము ప్రకారము ఆమోదించిన ధరలు:	బజారు ధరలు:
సిమెంటు బస్తా రూ 62/-	రూ 20
తవుడు బస్తా రూ 66/-	రూ 40
వేరుశనగ పిట్ట బస్తా రూ 154	రూ 60
వడిగడ్డి 100 కేజీలు రూ 400	రూ 250
పీపుళ్ళు, పిరలు రూ 1	12 అణాలు
501 బాలు సబ్బులు ఒక్క బారు సబ్బు ఖరీదు రూ 3	0.94 పైసలు (మొత్తం 10,000 బారు సబ్బులు కొనారు.)

ఈ లెక్కలప్రకారం తీర్మానము ఖరీదు ఎక్కువ, బజారుధరలకూ రూ 2,50,000 తేడా వుంది.

తాత్కాలిక ఇంజక్షన్ విషయంకు 2—6—69న కోర్టువారు వాయిదావేశారు.

—:o:—

తల్లంరాజు రమణారావు మృతి

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణము, మే 2: శ్రీ తల్లంరాజు రమణారావు సూపరింటెండింగ్ ఇంజనీరు(విద్యుచ్ఛక్తిసరఫరా)హృద్రోగంతో మరణించారు.

వీరి స్వస్థలం తణుకు. వీరికి భార్య ముగ్గురు కుమారులు(చిన్న వయస్సు) ఒక కుమార్తె వున్నారు.

పిట్టలవేమవరం గాంధి హరిజనులకు ఇళ్లస్థలాలు

తణుకులో గాంధీజీ జయంతి ఉత్సవాలు

తణుకు, మే 2: పశ్చిమ గోదావరిజిల్లా స్త్రీసంక్షేమశాఖ ఆధ్వర్యమున తణుకులో గాంధీజయంతి ఉత్సవము నిర్వహించారు.

ఉదయం జండాపర్తిన అనంతరం వృద్ధ రేవు సేవక శ్రీమతి ప్రేమలత అధ్యక్షతన సభ జరిగింది. పట్టణ ప్రముఖులు శ్రీ కొత్తపల్లి సత్యనారాయణ, శ్రీ కె. ఎ. ఎ. ఎ

గంటల పం.. సంగం

శ్రీ విశ్వావసు నం. వైశాఖ బ. పాడ్యమి 1969 సం. మే 3 శనివారం

శని : బ. పాడ్యమి తె 7.49 విదియ : తె. 4.41, వైశా : బ.11 33, వర్జ్యం ప. 3,9 మొదలు 4.35 వరకు

1969 సం. మే 4 ఆదివారం అది : తదియ : రా. 1.28, జ్యేష్ఠ ప. 9.11, వర్జ్యం : ప. 2.13 మొదలు 3.39 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము తన మనంబునకుం దా
నొదుగుం నవి సేయకునికి
సిరియనుము సరమధర్మ విధముల్ దెల్లన్
(మహాభారతము

శ్రీ విశ్వావసు నం. వైశాఖ బ. పాడ్యమి శని వారం

మంత్రివర్గం విస్తరణ

—:o:—

రాష్ట్రంలో మంత్రివర్గం విస్తరించబడుతుందన్నది ఖాయమైపోయింది. ఈ వ్యవహారం ఇప్పటికే ఆలస్యంఅయిపోయింది. ఆలస్యం అవుతున్న కొద్దీ వంకోలు అనుమానాలు అధికం అవుతున్నాయి 11 వ స్థానం ఎన్నిక అంతరం, జనరల్ ఎన్నికలు జరిగి ఆ తరువాత ఏర్పడిన మంత్రివర్గం ఒక పరిస్థితిలో నిర్మాణం అయి కాంగ్రెస్ పార్టీలోనే ఏక దేశంగా పరిణమించింది ఆపరిస్థితిగా మారుతూనే దాని యొక్క ఆ ఏక దేశ స్థితిని చక్కదిద్ది ఉన్నట్లయితే ఎంతో బాగుండిఉండేది. ఏక దేశ స్థితిలో ఏర్పడిన ఆ మంత్రివర్గం ఇప్పుడు రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితికి చాలనిదై పోయిందని, ఈ నాలుగు నెలల చరిత్ర సుస్పష్టంగా వ్యక్తం చేసి ఉంది.

పరిస్థితి అది అయినప్పుడు ఆ మంత్రివర్గానికి సమర్థతను తెచ్చి పెట్టాలంటే ఏమి చేయాలి అన్న ప్రశ్న సహజంగా ఉదయిస్తుంది. ఆ ప్రశ్నకు ఎవరిని మంత్రివర్గంలో చేర్చుకుంటే రాష్ట్రంలో ఈ ఏర్పడిన పరిస్థితిని తట్టుకుని చక్కదిద్దడం సాధ్యం అవుతుందో అట్టి వారిని మంత్రి వర్గంలోకి తీసుకోవడం ఒక్కటే సమాధానం అని ఎప్పుడో విదితం అయిపోయింది. అంతే గాక, పైకి రాష్ట్ర సమైక్యత అంటూ లోపల ప్రత్యేక వాదాల కోసం, గుంభనగా పనిచేస్తూ ఉండేవారి విషయంలో కూడా జాగ్రత్త అవసరం. ఈ విషయాన్ని ఇట్లా రాజకీయంగా ఆలోచించక కొన్ని రకాల సిద్ధాంతాలతో కొంత, నిధులు ఉద్యోగాల సమన్వయతో కొంత ఆలోచించడం వల్ల పరిస్థితి మరుదురు పాకంలో పడిందేగాని తేలికపడ లేదు. ప్రభుత్వం ఒక మెట్టు క్రిందికి దిగితే, పరిస్థితి ఒక మెట్టు క్లిష్టం అవుతూ వచ్చింది. రాష్ట్రంలో సగం పైగా పరిపాలనను, పరోక్షంగా కేంద్ర పరం చేసినా, పరిస్థితి మాట వినే స్థితిలోకి రాలేదు. కాబట్టి ఇప్పుడున్న మంత్రి మండలిలో ఉన్న వారికి చాలా మందికి పరిస్థితి అవగతం కాక పోవడమో, లేక సిద్ధాంత బాధ్యమో పట్టి, అంతాకలగా పులగం అయిపోయింది. అందు వల్ల పరిస్థితిని మాటవినే స్థితికి తీసుకొని రాగల సమర్థులకు, ఎలుకుబడి గలవారికి, మంత్రి వర్గంలో స్థానం కల్పించవలసిన పరిస్థితి వచ్చి ఇది నిజానికి ఈ స్థితి ఎప్పుడో వచ్చింది; కాని ఇలోపలిలా తేలక పరిస్థితిని గూర్చి తప్పుడు అంచనాలు చేసుకున్నందున అక్కడా ఏదీ జరుగలేదు. వీటి అన్నిటికి తోడు ఉప ముఖ్యమంత్రి పదవి ఒకటి ఉన్నది. ఆ పదవిని ఎవరికి ఇవ్వాలి అన్నది పెద్ద సమస్య అయిపోతున్నట్లు కన్పిస్తున్నది. నిజానికి అది సమస్య కావలసిన పని లేదు, ఇప్పుడు మంత్రివర్గంలో ఉన్నవారికి ఆ పదవిని ఇస్తే అది అధికారాన్ని పాతివారు ఉంచుకోవడమే అవుతుంది. గాని కొత్తవారిని గమనించినట్లు కాదు. అందువల్ల విధిగా ఆ పదవిని కొత్తగా మంత్రివర్గంలోకి తీసుకోబడుతున్న వారికి ఇవ్వాలి మరి అది తెలంగాణా వారికి ఇవ్వాలిగనుకఆ తెలంగాణా వ్యక్తి పూర్తి తెలంగాణా వ్యక్తి అయ్యేట్లు చూచుకోవాలి గాని తెలంగాణా మతం పుచ్చుకొన్న వారుగాని, సగం తెలంగాణా వారు అధ్యారోపిత తెలంగాణీయులుగాని, అందుకు పనికి రాదు. కాదు పనికివస్తారు అనుకొంటే అది పనిచేస్తగా చేయడం గాని పూర్తిగా చేయడంగాని కాదు. అందువల్ల మంత్రివర్గ విస్తరణలో ఇన్ని సంగతులను చూచుకోవలసిఉంది ఇందులో ఏ మాత్రం ఏమరినా పరిస్థితి సానుకూలం కావడానికి బదులు, జెడిసి కొట్టగల ప్రమాదం ఉంది ఇప్పుడు ప్రధానమైన విషయం ఆంధ్ర ప్రదేశ్ విషయంలో ఏకార్థమతిత్వం కలిగి రాష్ట్రంలో ఏర్పడిన స్థితిని ఎదుర్కొని నర్దుబాటు చేయడం అన్నది అందువల్ల జరిగే మంత్రి వర్గ విస్తరణ వస్తునిష్ఠంగా గాక వస్తునిష్ఠంగా జరిగి రాష్ట్రాన్ని ముందుకు నడిపించడానికి సమర్థమైందిగా ఉండవలసి ఉంది.

ఆంధ్రలోని విప్లవ శక్తులు

కానూసన్యాల్ అభినందన

కలకత్తా, మే 2 : నక్సలైట్ వర్గం నాయకుడు శ్రీ కానూ సన్యాల్ నిన్న ఇక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ, కేరళ ఆంధ్ర నక్సలైట్ బరీలోని విప్లవశక్తులను అభినందించారు. తుపాకి గొట్టం ద్వారానే అధికారం పొందాలన్న మావో సంగేతాన్ని గుర్తుంచుకోవాలని పశ్చిమబంగ విప్లవకారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. విప్లవానికి శత్రువులయిన పెట్టుబడిదారులు, సిద్ధాంత విద్రోహుల వల్ల అవసరత్యాగం పుంజుకోవాలి ఆయన అన్నారు. సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా నియత్నాం ఆయుధాలతో జరుగుతున్న పోరాటాలను యూనైటెడ్ ప్రపంచం చేస్తుగుమని స్పందించాలని ఆయన అన్నారు.

మరణ శిక్ష రద్దు సమస్య

ఢిల్లీ న్యాయశాస్త్రవేత్తల గోష్ఠి చర్చ జరిగే సూచన

న్యూఢిల్లీ, మే 2: తెలంగాణలో మరణ శిక్షలను రద్దుచేసే సమస్య గురించి ఈ నెల మాదవ తేదీన ఇక్కడ ప్రారంభమయ్యే ప్రముఖ న్యాయశాస్త్రవేత్తల, అధికారుల సమావేశంలో చర్చిస్తారు.

గాంధీశతజయంతి సంఘం వారు, గాంధీ శాంతి సంస్థ వారు రాజ్యాంగ, పార్లమెంటరీ అధ్యయన సంస్థ సహకారంతో ఈ గోష్ఠిని నిర్వహిస్తున్నారు. మరణశిక్షను రద్దు చేయడం ఈ శత జయంతి సందర్భంలో మహాత్మాగాంధికి సముచితమైన శ్రద్ధాంజలి కాగలదని ఈ సంస్థలు ఉద్దేశపడుతున్నాయి. భారత అటార్నీజనరల్ శ్రీ నిరేన్ డే, పార్లమెంటు సభ్యులు శ్రీ ఎస్. సి. కటక్జీ, శ్రీ ఎస్. ఎం. జోషి, డాక్టర్ ఎల్. ఎం. సింఘ్వి ప్రభృతులు గోష్ఠిలో పాల్గొంటారు న్యాయమూర్తి శ్రీ జె. సి. షేగ్ ప్రారంభోత్సవం చేస్తారు.

గోష్ఠి కోసం గాంధి శాంతి సంస్థ వారు తయారు చేసిన పత్రంలో భారత దేశంలో హత్య, విధి నిర్వహణలో వున్న అధికారి హత్య, విద్రోహం, తిరుగుబాటుసాయుధతిరుగుబాటు మొదలైన 9 నేరాలకు మరణ శిక్ష విధిస్తున్నారని, పెక్కు దేశాలలో ఈ సంఖ్య చాలా తక్కువని అన్నసిస్టన్లో ఒకే ఒక నేరానికి మాత్రమే మరణశిక్షను విధిస్తారని చెప్పడం, ఇండోనేషియా, టర్కీలలో నాలుగు నేరాలకు నైజీరియాలో మూడు నేరాలకు ఈ శిక్షలు వున్నాయని వివరించారు.

జంటనగరాల మధ్య రైలు సర్వీసుల విచ్ఛిత్తి

ఖైరతాబాద్ వద్ద బాటకు జనం అవరోధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 2 : రాష్ట్రపతి భవనానికి ఎదురుగా ఖైరతాబాద్ రైల్వేస్టేషను వద్ద రైలుబాటకు అడ్డంగా జన సమూహం నిలబడి హార్నరోధంకల్పించటంతో మొన్నటి సాయంకాలం నుంచి హైదరాబాద్—సికింద్రాబాద్ స్టేషన్ల మధ్య రైలు సర్వీసులకు అంతరాయం కలిగింది.

జన సమూహం ఖైరతాబాద్ స్టేషన్ వద్ద క్యాబిన్‌లోకి ప్రవేశించి కొన్ని అద్దాలను పగులగొట్టారు.

హైదరాబాద్ నుంచి బయలుదేరవలసిన నెం 54 హైదరాబాద్—పద్రాసు ఎక్స్‌ప్రెస్ హైదరాబాద్ — కాజీపేట పాసింజరు, నెం. 46 హైదరాబాద్—పూరీ ఎక్స్‌ప్రెస్ హైదరాబాద్ వద్ద ఆపివేయబడినవి. ఇవి వరుసగా 17.45, 18.20, 19.50 గంటలకు బయలుదేరవలసినవి.

నెం. 328 సికింద్రాబాద్—పూనా ప్యాసింజరు హైదరాబాద్ రాకుండానే నరసారి నడుపబడినది.

దక్షిణ మధ్యరైల్వే అధికార ప్రకటన పై విషయాన్ని వెల్లడించింది.

తణుకులో అనాథలకు విద్య

తణుకు మే 2 : తణుకు బాలసరస్వతి స్త్రీ సమాజము, స్త్రీ సంక్షేమ శాఖ న్యూఢిల్లీ వారి ఆధ్వర్యమున పెట్రిక్యులేషన్ ఉచిత భోజన వసతినిచ్చుపథకముతో అనాథస్త్రీలకు వితంతువులకు, పరిత్యక్తలకు తరగతులు నడుపుచున్నారు. ఇంత వరకు 5 బట్చులు పరీక్షలకు హాజరై గణనీయమైన సంఖ్యలో ఉత్తీర్ణులైనారు. ఈ సంవత్సరము కూడా అనాథ స్త్రీలకు బాలికలకు ఈ సౌకర్యము తోడ్పాటు నివ్వనిదవనున్నారు గాన ఈ సదవకాశమును గమనించి పోయులయిన స్త్రీలు వినియోగించుకోవచ్చు మె అయిందున ప్రారంభము కానున్న క్లాసులకు హాజరు కావలెను. (స్వ. వి)

జంటనగరాలలో హర్తాళ్

(1 వ పేజీ తరువాయి)

కేంద్రం వున్నంత. మూడు సంఘటనలలో ఆందోళనకారులు విసిరిన రాళ్లవల్ల నల్గురు అగ్నిమాపక ఉద్యోగులకు దెబ్బలు తగలడంతో పోలీసు రక్షణ లేదనే తాము అగ్నిప్రమాదం నివారణకు హాజరు కాలేమని అగ్నిమాపకదళం తెలిపింది. నిన్నటి అగ్నిమాపక చర్యలను ప్రాంతీయ అగ్నిమాపక దళాధికారులు శ్రీ పి. వెంకట్యేశ్వరరావు, పుల్లయ్యగార్లు పర్యవేక్షణలో క్రియాయుతులు ఆక్షేప్, మహమ్మద్ జహంగీర్, హిమాయత్ అలీల సహాయంతో నిర్వహించారు.

సీనియర్ పోలీసు అధికారులు నేటి ఉదయం ఉన్నతస్థాయిలో మమావేశమై పరిస్థితి గురించి, మున్ముందు తీసుకోవలసిన చర్యల గురించి చర్చించారు.

రెండుచోట్ల లాఠీచార్జీలు

రాళ్లు విసురుతున్న ఆందోళన కారులను చెదరగొట్టడానికి పోలీసులు నేడు జంటనగరాలలో రెండుచోట్ల లాఠీచార్జి జరిపారు. హైదరాబాదులోని కవాడీగూడ వద్ద గుంపులు దారిన పోతున్న శకటాలపైన రాళ్లు రువ్వడంతో పోలీసులు లాఠీలు ప్రయోగించి, బస్సు తరిమి వేశారు.

సికింద్రాబాద్‌లో ఒక సినిమాథియేటర్ వద్ద తీవ్రస్థాయిలో రళ్ళయుద్ధం కురియడంతో పోలీసుల లాఠీచార్జి జరవలసి వచ్చింది.

సికింద్రాబాద్ వద్ద ఒక హోటల్‌పై గుంపు దాడిచేసి అద్దాలను ధ్వంసం చేశారు. టీ, సోడా, సిగరెట్లు విక్రయించే దుకాణాలపై రెండు గ్రీప్పర్లు దాడి జరుగుతగులబెట్టారు. సమీపాన పెంటనే అర్పివేశారు.

భారత్ జనాభా 53.1 కోట్లు

మార్చి 1 నాటి స్థితి

మద్రాసు, మే 2: 1969 మార్చి 1 నాటికి భారత జనాభా 53.1 కోట్లు వున్నదని, కేంద్ర ప్రభుత్వపు కుటుంబ నియంత్రణ శాఖ అధికారులు చేసిన ప్రచురణ తెలుపుతున్నది.

ఆరోజున దేశజనాభా 53,17,12,213 ఉన్నదని ఆ ప్రచురణ తెలియజేసింది.

తెలంగాణ మిగులు నిధుల సమస్య-2

తెలంగాణా మిగులు నిధుల విషయాన్ని 1968 నుంచి కొత్త వివాదం ప్రారంభమైంది. 1969 జనవరి 19 న జరిగిన సర్వపక్ష ఒప్పందంతో దీనికొక కొత్తరూపం వచ్చింది. తెలంగాణా మిగులు నిధులకు కొత్త అంశాలను ఇచ్చింది.

అయితే 1969 జనవరి 19 న ఒప్పందానికి వచ్చిన సర్వపక్ష సభలో కూడా 1956 నాటి ఒప్పందంలోని మిగులు నిధుల "అంశం" ఎంతవరకు అమలుజరిగింది, లోపం ఏ విధంగా జరిగింది, వాటిని ఏ విధంగా సర్దుబాటు చేయాలనేది పరిశీలనకు రాలేదు. పరిగణనలోకి తీసుకోనలేదు. పైగా లోపాలు జరిగినవని అంగీకరించడం, తెలంగాణా మిగులు నిధుల మదింపు చేయడానికి ఒక ప్రతినిధిని పంపాలని భారత ప్రభుత్వం ఆడిటర్—జనరల్‌ను కోరాలని తీర్మానించడం జరిగింది. అంతేకాదు, తెలంగాణా మిగులు నిధుల నిర్ణయ పద్ధతిలో కొత్త అంశాన్ని కూడా చేర్చింది. అది ఆంధ్ర ప్రాంతపు రెవెన్యూ లోటులో సగం మొత్తాన్ని తెలంగాణా మిగులు నిధులకు కలపడం, దీనికి ప్రాతిపదిక—తెలంగాణా మిగులు నిధులను ఆంధ్రప్రాంతం అభివృద్ధికి వినియోగించరనడం.

అసలు ఈ ప్రాతిపదిక ఎంతవరకు సమర్థనీయం ? ఆర్థికమంత్రిగా శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు 1959 ఫిబ్రవరి 2న చేసిన బడ్జెట్ ప్రసంగంలో 1959—60 నాటికి "నిరంతరంగా వస్తున్న రెవెన్యూలోటులన్నీ తుడిచి పెట్టుకుపోయాయి" అని చెప్పారు. అది నిజమే అయితే ఆంధ్రప్రాంతంలో రెవెన్యూ లోటు ఎలా ఏర్పడ్డాయి ? తెలంగాణాలో మిగుళ్లు ఎలా వచ్చాయి ?

అదీకాక, పదకొండు జిల్లాలతో కూడిన ఆంధ్రప్రాంతం సమంవన్నవైన దంటారు. తొమ్మిది జిల్లాలతో కూడా తెలంగాణా వెనుకబడివున్న దంటారు. రాష్ట్రప్రభుత్వం బడ్జెట్‌లో 14 శీర్షికలక్రింద పద్దులున్నాయి. ఈ 14 పద్దులక్రింద ఆంధ్ర—తెలంగాణా ప్రాంతాల ఆదాయాలను పరిశీలిస్తే—"ఎక్సయిజు—ఆదయులు" అనే పద్దును మినహాయిస్తే, మిగిలిన అన్నిపద్దులక్రింద రాబడి ఆంధ్రలో కంటే తెలంగాణాలో తక్కువని స్పష్టంగా కనిపిస్తున్నది. ఆంధ్రలో మద్య నిషేధం అమలువల్లను, తెలంగాణాలో మద్య నిషేధం లేనందున ఎక్సయిజు పద్దుక్రింద రాబడి ఆంధ్రలోకంటే అధికంగా కనిపిస్తుంది. ఇక ఆంధ్రప్రాంతంలోని శిస్తులు, స్టాంపులు, రిజిస్ట్రేషన్, అమ్మకంపన్ను, పాగాకుమీద ఎక్సయిజు సుంకం వగైరా పద్దులక్రింద వచ్చే రాబడి, తెలంగాణాలోని ఎక్సయిజు మిగులు రాబడిని మాఫీ చేయడమేకాక, ఆంధ్రకాతాలో ఇంకా మిగులును చూపుతుంది. అయినప్పుడు ఆంధ్రప్రాంతానికి రెవెన్యూలోటు, తెలంగాణాకు రెవెన్యూ మిగులు ఎలా వచ్చింది ? 1959 లో ఆర్థికమంత్రిగా శ్రీ బ్రహ్మానంద రెడ్డి తెలంగాణా ప్రాంతీయ సంఘాన్ని సంప్రతించి, 1956 నాటి "పెద్దమనుష్యుల ఒప్పందంలో "తెలంగాణా మిగులు నిధులు" అనే పదానికి ఆర్థికశాఖద్వారా నిర్ణయింపజేసిన నిర్వచనంద్వారాను, సూత్రాలద్వారాను ఈ మిగులు—తరుగు పరిస్థితి ఏర్పడిందని మా అభిప్రాయం. 1969 లో ముఖ్యమంత్రిగా శ్రీ బ్రహ్మానందరెడ్డి కుదిర్చిన కొత్త ఒప్పందంలో కొత్త ప్రాతిపదికలు ప్రవేశపెట్టి, ఆర్థికశాఖద్వారా కొత్త వివరణలు ఇచ్చినందువల్ల ఈ మిగులు—తరుగు వివాదం విషమించిందని మేము భావిస్తున్నాము.

రాష్ట్రప్రభుత్వం అభ్యర్థనమీద కేంద్రం నుంచి వచ్చిన శ్రీ కుమార్ లలిత్ నివేదికలో అతివరలిన, (రాష్ట్ర ఆర్థికశాఖకు—శ్రీ కుమార్ లలిత్‌కు మధ్య జరిగిన) ఉత్తర ప్రత్యుత్తరాలవల్ల ఇది స్పష్టంఅవుతూవుంది. ఎలాగంటే—

(1) పెట్టుబడుల వ్యయం (కేపిటల్ ఎక్సుపెండిచర్)లో అప్పులు — అడ్వాన్సుల మొత్తాలు చేర్చాలా లేదా ? (2) రాజధానిలోని రాబడులలో కేంద్ర ఆహార సంస్థకు చెందిన, రాష్ట్రం అంతటికి సంబంధించిన అమ్మకం పన్నును ఎలా పంపిణీ చేయాలి. (3) రెవెన్యూ లోటును ఏ మొత్తాలలో ఎలా భర్తీచేశారు అనే అంశాలు వివాదాస్పదమైనవిగా తయారైనట్టు కుమార్ లలిత్ నివేదికలోని "ఉత్తర ప్రత్యుత్తరాల"వల్ల తెలుస్తున్నది.

పెట్టుబడుల వ్యయానికి సంబంధించిన అంశంలో "అప్పులు—అడ్వాన్సు"లను కూడా చేర్చాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది. కాని అప్పులు—అడ్వాన్సులు "పెట్టుబడి"గా పరిగణించడం అనేది ప్రభుత్వం తకొంట్ల పద్ధతిలోకాని, వాణిజ్య సంస్థల కాతాల్లో కాని జరగదని శ్రీ లలిత్ తన నివేదికలో వివరించారు. అందువల్ల అప్పులను—అడ్వాన్సులను పెట్టుబడిగా పరిగణించనప్పుడు, తెలంగాణా మిగులు నిధుల మొత్తం మరొక రు. 362 లక్షలకు పెరుగుతుం దన్నారు.

రాజధానిలోని రాబడులలో, వివాదాంశమైన అమ్మకం పన్నును గురించి రాష్ట్ర ప్రభుత్వం వివరణ ఏమంటే "1959 సూత్రం ప్రకారం అవి ఆంధ్రకు స్వష్టంగా సంబంధించినవి అయితే మినహా, మిగిలిన రాబడి తెలంగాణాదే నెందగలదు. అయితే (1) ఒక పరిశ్రమకు సంస్థ అమ్మకంపన్ను రాజధానిలో చెల్లిస్తే, దాని పరుకుల తయారీ కేంద్రం (నూను ఫ్యాక్టరింగ్ పెంటర్) ఏ ప్రాంతంలో వుంటే ఆ ప్రాంతానికి ఆ మొత్తం చెందాలి. (2) భారత ఆహారసంస్థ విషయంలో, రాజధానిలో చెల్లించిన అమ్మకంపన్ను, ఆ సంస్థ "లబ్ధినిచ్చే ఏ ప్రాంతంలో వుంటే, ఆ ప్రాంతానికి చెందాలి. రాష్ట్ర ఆర్థికశాఖ 1959 సూత్రం ప్రకారం చేసిన ఈ వివరణను శ్రీ లలిత్ సరకరించారు. అమ్మకం పన్నుకు అనేది అమ్మకం పన్నుకు జరిగితే అక్కడికే చెందుతుంది. కాని, పన్ను చెల్లించిచోటుకి, లేదా సరుకు తయారైన ప్రాంతానికి చెందవన్నారు. అమ్మకాలు ఎక్కువ జరిగితే బాగుండే సర్వత్ర వివరాలు లేకపోయినా, అమ్మకపన్ను రాజధిపూర్తిగా సరుకు తయారైన ప్రాంతానికి జమకట్టడం న్యాయం అన్నారు. 1959 సూత్రాన్ని ఏటిస్తే, రాజధానిలో చెల్లించిన అమ్మకం పన్ను యావత్తు, తెలంగాణాకు జమకట్టాలి. ఇలా చేయడం సక్రమంకాదు. ఇతరత్రా వివరాలు లేనందున, ఇంతవరకు రాష్ట్రప్రభుత్వం అమలుపరిస్తున్న పద్ధతిలోనే అనరిస్తే, అమ్మకంపన్ను పద్దుక్రింద పరోక్షరు. 477 లక్షలు తెలంగాణా మిగులు నిధులకు చేర్చవలసి వస్తుంది.

ఇక రెవెన్యూలోటును భర్తీచేయడం సంగతి. ఈ లోటులో సగభాగాన్ని తెలంగాణా మిగులు నిధులకు చేర్చాలనడంలో కూడా శ్రీ లలిత్ తన లేఖలో రాష్ట్రప్రభుత్వం వాదనను తోసివుచ్చుతూ ఇలా అన్నారు:—

"రెవెన్యూ లోటు అనేదాన్ని గురించి మీరు ఇచ్చిన వివరణ ప్రకారం —కేంద్ర ప్రభుత్వం నుంచి అప్పులు వగైరావంటి పెట్టుబడి జమలను (కేపిటల్ రిసిట్స్)ఆంధ్రప్రాంతం రెవెన్యూలోటును భర్తీచేయడానికి వినియోగించినప్పుడు, అలా వినియోగించిన పెట్టుబడి జమలలో సగం మొత్తాన్ని తెలంగాణా నిధులకు జమకట్టవలసి వుంటుంది. 1969 ఒప్పందం ప్రకారం అసలు పెట్టుబడి జమలను నేను పరిగణించవలసిన అవసరమేలేదు. 1969 ఒప్పందంలో వాడిన "పెట్టుబడి వ్యయం" అనే పదంలో అప్పులు—అడ్వాన్సులు కూడా చేరివున్నాయని, పెట్టుబడుల జమలపరిగణించవలసిన అవసరం లేదని వివరిస్తూ, 1969 ఫిబ్రవరి 27 న ప్రభుత్వం నాకు లేఖవ్రాసి వున్నది. అదీకాక కేంద్రంనుంచి వచ్చిన అప్పులు వగైరా పెట్టుబడుల జమలలో ఎంతభాగాన్ని ఆంధ్రప్రాంతంలోనుకు భర్తీచేయడానికి వినియోగించారనేది మదింపు చేయడానికి ఏవిధంగాను సాధ్యపడదని నేను స్పష్టం చేయదలచాను. ఈ రెవెన్యూలోటును, కేంద్రం నుంచి తీసుకున్న అప్పులతోను, ప్రజలనుంచి తీసుకున్న బుణాలనుంచి, నిత్యఖర్చులకాతాలో మిగులు మొత్తాలనుంచి, రకరకాల డిపాజిట్ కాతాలనుంచి భర్తీచేయవచ్చు. ఇందులో దేని నుంచి ఎంత అనేది అకౌంట్సులో నిర్ధారణ చేయడం కష్టం. మీరు ఇచ్చిన వివరణ, నేను చేసిన వివరణద్వయాన్ని, ఈ పద్దుక్రింద మొత్తాన్ని తెలంగాణా మిగులు నిధులకు చేర్చడం అచరణ సాధ్యంకాదు. అందువల్ల దానిని వదలివేసి నా నివేదికనుపూర్తి చేశాను.

(1969 ఒప్పందంలో మరొక అంశం వుంది. అదిఆంధ్రప్రాంతం రెవెన్యూ లోటులో సగం మొత్తాన్ని (సుమారు రు. 27 కోట్లు) తెలంగాణా మిగులు నిధులకు జమకట్టాల్సినదే ఆ అంశం. దీనిని గురించే తెలంగాణా ప్రాంతీయ సంఘం ఎట్టుబడుతున్నది. దీనిమీద ఒక నిర్ణయం రాష్ట్రప్రభుత్వ పక్షంగా ఇంతవరకు జరుగలేదు.)

ఈవిధంగా ఆంధ్ర—తెలంగాణా ప్రాంతాల మధ్య ఆయవ్యయాల వంపిణీ సూత్రాలను గురించి రాష్ట్రప్రభుత్వం అనవసరంగాను, తరచుగాను తన వైఖరిని, వాదనను మార్చు చేసుకుంటూ వచ్చింది. తెలంగాణా మిగులు నిధుల ఆంశే—వాపసమస్యూర్తివలె— పెరగడానికి అవకాశాన్ని ఇచ్చింది.

అంతేకాదు, 1969 వరకు ఆంధ్ర — తెలంగాణా ప్రాంతాలమధ్య ఆయవ్యయాల సూత్రాల వివరాలను "ఇప్పుడున్న పద్ధతుల్లో అప్పు పదానికిగల అర్థాన్ని శ్రీ లలిత్ రెండు లేఖలు వ్రాసిన తర్వాతగాని రాష్ట్రప్రభుత్వం వివరించలేదు. వివరకు రాష్ట్రప్రభుత్వం వివరణలను కొన్నింటిని ఆయన త్రోసివుచ్చడం జరిగింది. ఇంతకంటే ఆశ్చర్యకరమైన సంగతి ఏమంటే 1956 ఒప్పందం, దానికి రాష్ట్ర ఆర్థికశాఖవారు చెప్పిన భాష్యం ప్రకారమైనా తెలంగాణా మిగులు నిధులు నిర్వహించమని శ్రీ లలిత్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎందు వల్ల కోరలేదో అర్థంకాదు.

వివరకు "తెలంగాణా వాస్తవిక అంశాలు" అనే కరపత్రాన్ని రాష్ట్రప్రభుత్వం ప్రచురించింది. గతంలోనూ లోపాలు జరిగాయి. 1969 జనవరి 19 న జరిగిన సర్వపక్ష సభ ఒప్పందం వివరాలు ప్రచురించారేగాని, "జరిగిన లోపాలు" మూలకారణమైన 1956 నాటి పెద్దమనుష్యుల ఒప్పందాన్ని ప్రకటించలేదు. అతిముఖ్యమైన ఈ ఒప్పందంపట్ల ఇంత నిర్లక్ష్యం దేనికి ? నిజానికి పాటించవలసిన అమలుజరపవలసినఒప్పందం ఇదేకదా ?

1956 నాటి ఒప్పందాన్ని, రాష్ట్ర ఆర్థికశాఖ భాష్యం ప్రకారం అమలు జరపనందునే, తెలంగాణా మిగులు నిధుల మొత్తం గత పన్నెండు ఏళ్లగా రకరకాలుగా మారింది. ఈ మార్పు ఎంత అన్యాయంగాను, విచిత్రంగానూ జరిగిందో రాజధానీనగరమైన హైదరాబాదు ఆయవ్యయాల కేటాయింపు తీరును బట్టి గ్రహించవచ్చు.

ఆంధ్రప్రదేశ్‌వంటి పెద్దరాష్ట్రానికి రాజధాని హైదరాబాదు నగరం. ఆంధ్ర ప్రాంతం శీఘ్రీకరణ తర్వాత దీని అభివృద్ధి అవసరం కనక కు. 238 లక్షలు ఖర్చు చేశారు. కాని ఈ మొత్తాన్ని ఆంధ్రప్రాంతం ఖర్చు క్రింద చేశారు. కాని ఆంధ్రప్రదేశ్ అవతరణ తర్వాత రాజధాని నగరంగా హైదరాబాదులో జమపడిన ఆంధ్రప్రదేశ్ యాసర్తు అమ్మకం పన్నును (కమ్మర్షియల్ పన్నులు) హైదరాబాదు నగరం తెలంగాణాలోనిదనే వాదనతో, తెలంగాణా రాబడిక్రింద జమకట్టారు. అంతే కాదు. ఈ పద్దుకు సంబంధించిన వ్యయాన్ని మాత్రం రెండు ఒకటి శాతంలో ఉభయ ప్రాంతాలమధ్య కేటాయించారు. ఆదాయం వంపిణీ ఒకరకంగాను, వ్యయం కేటాయింపు మరొకరకంగాను లెక్కలలో చూపడం ఏమి న్యాయం ? ఇంత అన్యాయంగాను, అసమానంగాను, పక్షికంగాను జరిగిన ఉదాహరణ మరెక్కడైనా వుందా ?

అందువల్ల ఆంధ్ర—తెలంగాణా ప్రాంతాల లాకౌంట్సును గత పన్నెండేళ్లుగాను(1956—1969) 1956 లో జరిగిన పెద్దమనుష్యుల ఒప్పందంలోని షరతులు, వీటికి 1957 ఫిబ్రవరి 12 వ రాష్ట్ర ఆర్థిక శాఖ చేసిన వివరణ, రూపొందించిన సూత్రాల ప్రకారం తయారు చేయలేదని, వీటన్నింటినిబట్టి స్పష్టం అవుతూ వుంది. ఈ ఒప్పందాన్ని మించి తయారయ్యే వానికి ఆంధ్రప్రాంతం బాధ్యత వహించదని మేము స్పష్టం చేస్తున్నాము. 1956 ఒప్పందం, దానికి 1957లో రాష్ట్ర ఆర్థికశాఖ చేసిన వివరణం ప్రకారం ఆయవ్యయాలు సవ్యంగా మదింపువేస్తే అసలు తెలంగాణామిగులు నిధులసమస్య అసలే వుండదని మా అభిప్రాయం. ఈ విషయాలపై సుప్రీంకోర్టుజడ్జీద్వారా పరిశీలింపజేయాలని కోరుతున్నాము.

భూములపై పన్నుకు, భూమి విలువపై పన్నుకు వ్యత్యాసం

లోక్‌సభలో అటార్ని-జనరల్ వివరణ

న్యూఢిల్లీ మే 2.

వ్యవసాయ భూములపై సంపద పన్నును విధించే అధికారం పార్లమెంటుకు పూర్తిగా వున్నదని భారత అటార్నీ-జనరల్ శ్రీ నిరేన్ డే నిన్న లోక్‌సభలో తిరిగి ధృవీకరించారు.

శ్రీ డే లుదే అభిప్రాయాన్ని యింతకు ముందు కేంద్ర ప్రభుత్వానికి తెలియ జేసి వున్నారు.

కేంద్ర బడ్జెటులో వ్యవసాయ ఆస్తులపై విధించిన, వివాదాస్పదమైన సుంకంపై శ్రీ డే అభిప్రాయాలను తెలుసుకోవలసిందిగా అడుగుతూ నిన్న ప్రత్యేకంగా పార్లమెంటుకు పిలిచారు. శ్రీ డే యిచ్చిన వివరణలను సభవారు 30 నిముషాల పాటు చాలా నిశ్శబ్దంగా ఆలకించారు. నిన్న సభకు అధిక సంఖ్యలో సభ్యులు హాజరైనారు.

వ్యవసాయ భూములపై పన్నువిధించే సమస్య రాష్ట్ర జాబితాలోని 49వ అంశం పరిధిలోనికి రాక పోయినప్పటికి, రాజ్యాంగంలో 248 అధికరణ క్రింద ఆ పన్ను విషయంలో శాసనం చేసే అధికారం పూర్తిగా పార్లమెంటుకు ఉన్నదని శ్రీ డే తెలిపారు.

రాష్ట్ర జాబితాలోని 49వ అంశం పరిధిలోనికి రాని వ్యవహారాలపై రాజ్యాంగంలోని 248వ అధికరణ (శాసనం చేసే అధికారాలు) కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఇచ్చినదన్న తన వాదనను సమర్థించుకోవడానికి శ్రీ డే సుప్రీం కోర్టు యిచ్చిన తీర్పులో ఒక తీర్పును ఉటంకించారు.

చెరకు పిప్పు విధించు విషయంలోరాష్ట్ర శాసన సభకుగల అధికారానికి సంబంధించిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు గతంలో ఒక తీర్పు ఇచ్చింది.

రాష్ట్ర జాబితాలోని 49వ అంశం క్రింద తాని కారణాన శాసనసభ చేసిన చట్టాన్ని సుప్రీంకోర్టు కొట్టి వేసినదని, కాని అలర్థాలు యిదే అంశంపై పార్లమెంటు కొత్త శాసనాన్ని ఆమోదించినదని శ్రీ డే వివరించారు.

రాష్ట్ర శాసన సభ శాసన నిర్మాణాధికారాలకు సంబంధించిన రాజ్యాంగ పరిస్థితి సందేహాస్పదంగా వున్నదని తయారయినట్లయితే అప్పుడు ఒక శాసనాన్ని చేసే అధికారం పార్లమెంటుకు ఉన్నదని ఆయన చెప్పారు.

భూమిపై పన్నుకు, వ్యవసాయ భూములపై పన్నుకుగల తేడాను వివరించడానికి ఆయన ప్రయత్నించారు. వ్యవసాయ భూముల విలువపై కూడా పన్ను విధించే విషయం కూడా రాష్ట్ర జాబితాలోని 49వ అంశంలో చేర్చబడివున్నదా అన్నదే ప్రస్తుతం సభవారిముందున్న సమస్య అని ఆయన అన్నారు. భూమి విలువపై పన్ను విధించడం అనేది 49వ అంశంలో చేర్చబడలేదన్న అభిప్రాయానికి తాను వచ్చ

సెకషలిజాన్ని బలపర్చనివారి తొలగింపు: చంద్రశేఖర్ సూచన

మద్రాసు, మే 2:

'సోషలిస్టు విభానాలను బలపర్చనివారి నందరిని కాంగ్రెస్ పార్టీనుంచి తొలగించి వేయాల'ని యంగ్ టర్క్సు నాయకుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. చంద్రశేఖర్ నేడు కోరారు.

ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ - సౌభమిక విధానాలలో విశ్వాసం లేని వారిని తొలగించి, 'చైతన్యం, శక్తి, ప్రగతి శీలక దృక్పథం' గల వారిని ప్రవేశపెట్టాలని, ఈ పని జరగక పోతే కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు అంధకారమయం కాగలదని ఆయన హెచ్చరించారు.

ప్రగతి శీలక శక్తులు, స్వార్థ ప్రయోజన వరుల మధ్య సంఘర్షణ 'అనివార్య'మని, యిది విప్పుడో ఒకప్పుడు రావలసిందేనని ఆయన చెప్పారు.

దేశ మంతటా గల కాంగ్రెస్ సంస్థల నుంచి తమకుఆహ్వానాలు వచ్చినవని, దళసూత్ర కార్యక్రమంగురించి పారీలోనివారికంరికి బోధ పరచడానికి తాను పర్యటన జరపాలని ఉద్దేశిస్తున్నామని ఆయన అన్నారు.

'ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్‌పై వ్యక్తిగతమైన విమర్శలు జరిపి పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు' మందలిస్తూ ప్రధాని మంచి లేఖ తమకు యింకా అందలేదని ఆయన తెలిపారు.

ఉప ప్రధానితో తమ తగవు వ్యక్తిగతమైనది కాదని, ఆశయ సంబంధమైనదని ఆయన అన్నారు.

ఫరీదాబాద్ కాంగ్రెస్ సమావేశంలో శ్రీ మొరార్జీ దేశాయ్‌ని విమర్శించినందుకు శ్రీ మోహన్‌ధారియాను అఖిలపంచాలన్న ప్రయత్నం 'అత్యంత మూర్కమైన' దని ఆయన విమర్శించారు. విరంకుశమైన పార్టీలో కూడా యిలాంటి ప్రయత్నం జరిగినట్లు వినలేదని, పార్టీలో అంతర్గతంగా జరిగే చర్చల్లో కూడా మాట్లాడేందుకు స్వేచ్ఛ లేకపోతే, అది ప్రజాస్వామ్యానికి అంతమేనని ఆయన పేర్కొన్నారు. (యు. ఎస్. ఐ)

ముగ్గురు నక్సలైట్ల అరెస్టు

తూర్పు గోదావరి జిల్లా గ్రామంలో

హైదరాబాద్ మే 2: నక్సలైట్లుగా భావించబడుతున్న ముగ్గురు వ్యక్తులను తూర్పు గోదావరిజిల్లా, ఉలగాడెం గ్రామములో గత బుధవారంనాడు శిక్షాస్మృతి 151 సెక్షన్ క్రింద పోలీసులు అరెస్టు చేసినట్లు నేడు ఇక్కడ అధికార రీత్యా అందిన సమాచారం తెల్పుతోంది.

అరెస్టు చేయబడిన వ్యక్తుల వద్ద ఒక నాటు రివాల్వరు, 14 తూటాలు పట్టుబడ్డాయి.

అరెస్టు అయినవారు: శ్రీయుతులు అంకమ్మచౌదరి, మారుతి, శ్రీమతి సీతాదేవి. (యు.ఎన్.ఐ.)

రాధాకు శిక్ష తగ్గింపు

సుప్రీంకోర్టు నిర్ణయం

న్యూఢిల్లీ, మే 2.

మద్రాసు సినిమా నటుడు ఎమ్. జి. రామచంద్రన్‌పై హత్యాయత్నం చేసిన నేరానికి నటుడు ఎమ్. ఆర్. రాధాకు హైకోర్టు విధించిన జైలుశిక్షను నేడు సుప్రీం కోర్టు 5 సం॥లకు తగ్గించింది. హైకోర్టు లోగడ అతనికి 7సం॥.లు కఠినశిక్ష విధించింది.

శ్రీ ఎమ్. ఆర్. రాధా తాను చేసిన తుపాకీ కాల్పులు ప్రమాద వశాత్తు జరిగాయన్న విజ్ఞప్తిని సుప్రీంకోర్టు నిరాకరించింది. కాని అతని కఠిన శిక్షను 5 సం॥లకు తగ్గించింది.

శ్రీ రాధా "నాటి సంఘటనలో ఎమ్. జి. ఆర్. దగ్గర కూడా తుపాకి ఉన్నదని యిరువురు ఘర్షణ పడటంలో ప్రమాదవశాత్తు తుపాకి పేలిందని వాదించారు. సుప్రీం కోర్టు శ్రీ రాధా వయస్సు 57 సం॥లు కనుక మానవతా దృక్పథంలోచూస్తే కొంత శిక్ష తగ్గించవచ్చునని పేర్కొన్నది.

శ్రీ యం. వి. భద్రం

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణము, మే 2:

శ్రీ ఎం. వి. భద్రం, యం. ఎస్. మేజర్ పోర్టు వర్కింగ్ కమిటీ సభ్యునిగా నియమిస్తూ, కేంద్ర ప్రభుత్వ రవాణా శాఖ ఉత్తర్వులు జారీచేసింది.

రాష్ట్ర సమైక్యత పరిరక్షణకు దీక్షయుతంగా కృషిచేయాలి

కార్యకర్తలకు పౌరసమైక్య సంఘం వాయకుల ఉద్బోధ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మే 2: తెలంగాణా ఆందోళన కారుల హింసాయుత వైఖరిని నిరోధించి, రాష్ట్ర సమగ్రత, సమైక్యతలను పరిరక్షించుటకు శాంతి కార్యక్రమాన్ని త్వరితరం చేయాలని పౌర సమైక్యతా సంఘం మొన్న నిర్ణయించుకున్నది.

గాంధీ భవన్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో శ్రీ ఎం. ఆర్. శ్యామరావు ఎం. ఎస్. పి. మాట్లాడుతూ, ప్రజలలో భద్రతకు భరవాలేదనే భావాన్ని, విశ్వాసాన్ని కల్గించుటకు కృత నిశ్చయంతో కృషి చేయాలని కార్యకర్తలకు ఉద్బోధించారు. నగరంలో ప్రజలు భయభ్రాంతులయినారని, శాంతి అభిలషించే ప్రతి పౌరుడూ ప్రశాంతత వెనకొల్పే యత్నాన్ని అందరికీ నచ్చచెప్పాలని యాయన అన్నారు.

హాజీ దెయ్యూటీ మేయరు శ్రీ బహదుర్ అలీ, ఆంధ్ర ప్రదేశ్ చరిత్రను సమీక్షించి, కొందరు కాంగ్రెసు వారులలో సహా కొంత మంది స్వార్థపరాయణులు రాజకీయ వాదులు అల్ల కల్లోలం సృష్టించి లాభాన్ని గడిద్దామని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

అనంతస్థితి ఎక్కువయిన యీ స్వార్థ పరాయణులైన రాజకీయ వాదులు తమ రాజకీయ ప్రయోజనానికి అమాయకుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. ఆందోళనలో ఏర్పడిన దయనీయ పరిస్థితి శీఘ్రంగా అంతమొందాలి అన్నారు.

హాజీ దెయ్యూటీ మేయరు శ్రీ బహదుర్ రెడ్డి సూచ్యుడుగా, దేశ సమైక్యత, ప్రతి రాష్ట్రం యొక్క సమైక్యతపైన ఆధారపడి ఉంటుందన్నారు. రాష్ట్ర సమైక్యతకు జీవితాన్నిధారపోయటానికి కార్యకర్తలు ప్రతిజ్ఞ కైకొనాలనీ, అన్ని రకాల విచ్ఛిన్నకర దోరణులను ఎదుర్కొనాలనీ అన్నారు.

కాన్సిలరు శ్రీ బి. వీరప్పయ్య ప్రసంగిస్తూ, రాష్ట్ర సమైక్యత అనేది నిర్లక్ష్యం చేయరాని పవిత్ర లక్ష్యం అనీ, అసాధారణ ప్రజలను అసంతృప్తి యురులుకైన రాజకీయవాదులు తమ స్వార్థానికి వినియోగించుకొని సామరస్యాన్ని ముక్కలు కలంలో ప్రజలందరూ ఐక్యంగా ఎదిరించాలని అన్నారు.

తెలంగాణా ప్రజలు దగిలిన అన్యాయాలను తొలగించుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను గత 3 నెలల్లో సమీక్షించి ఏయే అంశ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. జేజయ్య వివరించారు.

శ్రీ బి. జేజయ్య కూడా మాట్లాడారు.

సంఘంలో అధిక సంఖ్యలో సభ్యులను చేర్పించుటకు ఉద్యమం ప్రారంభించాలనీ, రాష్ట్ర సమైక్యతకు కృషి చేయుటకు ప్రజలకు తెలుపుతూ కార్యకర్తలను సమాయత్తం చేయాలనీ సంఘం నిర్ణయించింది.

టెలిఫోన్ తీగల విచ్ఛిత్తి

హైదరాబాదు, మే 2: సికింద్రాబాద్ - వాడి సెక్షన్‌లో గొల్లగూడెం—చిట్టీనగర్ స్టేషన్ల మధ్య 15 టెలిగ్రాఫ్, టెలిఫోన్ లైన్లు నిన్న రాత్రి విచ్ఛిన్నమైనట్లు రైల్వే భద్రతాదళ అధికారులద్వారా తెలిసింది.

ఆ సమీపంలోని ఎల్లంకొండ గ్రామానికి చెందిన 100 మంది రాళ్లతో వచ్చి ఈ తీగలు త్రెంపేసినట్లు తెలిసింది.

టెలిగ్రాఫ్, టెలిఫోన్ తీగల విచ్ఛిత్తివల్ల రైళ్ళు రాకపోకలు విపరీతంగా ఆలస్యమైనవి. ఈ రైళ్లను తిరిగి నడుపడానికి నాలుగు అయిదు రోజులు పట్టవచ్చు. అయితే ఈ లోగా శనివారం ఉదయానికి ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేస్తారు.

విశాఖపట్టణం—సికింద్రాబాదు మధ్య వంతెన తగులబెట్టినట్లు నిన్న ఒక వార్త అందింది. కాని ఒక్క స్టేషను మాత్రమే తగులబెట్టబడినట్లు సికింద్రాబాద్ వెళ్లి వచ్చిన రైల్వే అధికారులు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ సమైక్యతా దినం

మహబూబ్‌నగర్‌లో 5వేల కార్మికుల ఊరేగింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 2 ఆంధ్రప్రదేశ్ సమైక్యత పరిరక్షణను కోరుతూ 5000 మంది ఐ. ఎన్. టి. యు. సి కార్మికులు నిన్న మహబూబ్‌నగర్ వీధులలో బ్రహ్మాండమైన ఊరేగింపు జరిపారు

మహబూబ్‌నగర్ కార్మికులు మే దినోత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ సమైక్య దినోత్సవంగా జరుపుకున్నారని రాష్ట్ర ఐ.ఎన్.టి.యు.సి నిర్వాహక కార్యదర్శి శ్రీ కె. ఎం. భాస్ చెప్పారు. సూర్యలక్ష్మి కాటన్ మిల్లు ఉద్యోగుల సంఘం, మునిసిపల్ కార్మికులసంఘం, రైల్వే మజ్దూర్ సంఘం హమ్మాల్స్ సంఘం, వైద్య ఉద్యోగుల సంఘం, గీత పనివారి సంఘం, ఆర్. టి. సి. సిబ్బంది సంఘం ప్రభృతులు రెండు వైపుల పాటుగల ఊరేగింపుగా ఐ ఎన్. టి. యు. సి. నాయకుడు శ్రీ ఎస్ బి. హరి ప్రభృతుల నాయకత్వాన జరిపారు.

ఊరేగింపు అనంతరం పాలిటెక్నిక్ కేంద్రం వద్ద బహిరంగ సభ జరిగింది. శ్రీ బి ఎస్ హరి (న్యాయవాది) ప్రత్యేక రాష్ట్ర వాదులను వ్యతిరేకిస్తూ, ప్రస్తుత పరిస్థితుల ఆధారంగా నివారించడానికి మంచి పథకాలు, సరియైన ఉద్యోగ పరిస్థితులు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్మికనాయకులు శ్రీ నర్సయ్యలింగ్, శ్రీ దీనబంధు, శ్రీ ఎల్బన్ అలీలు కూడా ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంపోరాటాన్ని వ్యతిరేకించారు. కార్మికుల వేతనాలు పెంచాలని కోరారు.

పరీక్ష తప్పిన బాలుని ఆత్మహత్య

మద్రాసులో దుర్ఘటన

మద్రాసు మే 2: పదవ తరగతి పరీక్షలో తాను తప్పినట్లు తెలుసుకున్న 14 సంవత్సరాల పదవతరగతి బాలుడు బుధవారం నాడు స్వగృహంలో ఆత్మహత్య చేసుకున్నాడు.

పరీక్షా ఫలితాలు తెలియగానే ఆ విద్యార్థి విషం త్రాగివున్నాడని తరువాత వాంతి చేసుకోవడం ద్వారా తెలియవచ్చింది.

ఆ విద్యార్థి పెంటుకో ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చగా అక్కడ 'కోమా'లో మరణించాడు. (యు.ఎన్.ఐ)

కేదార్‌నాథ్ దేవాలయం

(బిజినీ, గర్వాల్, మే 2: సుందర కొండలు కలిగిన, సముద్ర మట్టానికి 2వేల అడుగుల ఎత్తున ఉన్న ప్రసిద్ధమైన కేదార్‌నాథ్ దేవాలయం, దేశ ప్రజల అభ్యర్థనపై కొత్తగా నిర్మించబడిన రోడ్డు ద్వారా భక్తుల సందర్శనార్థం తెరచి వేశారు.

సుమారు 300 మంది దేవాలయం లోపల మామూలుగా వరించుచుకు "ఆరతి పూజ"ను ప్రత్యక్షంగా దర్శించారు.

పెద్దలందరూ ప్రారంభంలో, యాత్రా ఆరంభం ఇప్పటికి సంతోషంతో కన్పించబడుతున్నది.

చిత్తూరు, కాట్పాడి మధ్య విద్యుత్ మార్గం నిర్మాణం

వచ్చే ఏడాది ఆరంభంలో పూర్తి: దక్షిణాది అంతటికీ గ్రిడ్ ద్వారా విద్యుత్ సరఫరా

మద్రాసు, మే 2:

దక్షిణ ప్రాంతీయ విద్యుత్ గ్రిడ్‌లోని ఆఖరి అనుసంధాన మార్గం ఏర్పాటు వచ్చే ఏడాది ఆరంభంలో పూర్తి అవుతుంది. దీనితో ఆ గ్రిడ్ పూర్తిగా ఉపయోగంలోనికి వస్తుంది.

దక్షిణాదిలోని 637000 చదరపు కిలోమీటర్ల ప్రాంతంలోగల 12.50 కోట్ల ప్రజలకు దీనివల్ల అత్యధికంగా మరింత లాభదాయకమయిన స్థిరమైన విద్యుచ్ఛక్తి, నాణ్యత పరిస్థితులతో ఏలాంటి నిమిత్తమూ లేకుండా అభిస్తుంది.

ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు, తమిళనాడులోని తిరువాలం (కాట్పాడి)ల మధ్య 230 కి. వి. విద్యుత్ మార్గం నిర్మాణం జరిగితే గ్రిడ్ ఏర్పాటు పూర్తి అవుతుంది. ఈ మార్గం ఏర్పాటు ఒకటి మాత్రమే మిగిలి వున్నది.

గ్రిడ్‌లోని మరి రెండు అనుసంధాన మార్గాలు పిద్యా (పైకారా) సింగారపేట (తమిళనాడు) అంధ్ర కేరళలోనిన్యూబిలార్ తమిళనాడులోని మదురై అంధ్ర ఇదివరకే నిర్మించారు. ఇందులో మొదటిది 1965 నవంబరు లో చేసి చేయడం ప్రారంభించారని. రెండవది 1969 జనవరిలో పని ప్రారంభించింది.

పుదుచ్చేరి, లక్కదీవులతో సహా దక్షిణ ప్రాంతం విద్యుత్ ఉత్పాదక స్థోవ:తు 3400 మెగావాట్లు. ఇందులో ఆంధ్ర 646, కేరళ 547, వైనూరు 621, తమిళనాడు 1570 (నైవేలీకో ఉత్పత్తి అయ్యే 500 మెగావాట్ల శక్తితో సహా) మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోంది.

లభ్యమైన ఉత్పాదక, ట్రాన్స్‌మిషన్ సౌకర్యాలను గరిష్ఠ స్థాయిలోని వినియోగించుకోడం ఈ గ్రిడ్‌వల్ల సమకూరే ముఖ్యప్రయోజనం చెప్పవచ్చు. ఫలితంగా మొత్తం ప్రాంతంలో విద్యుత్‌పై వ్యయం తగ్గుతుంది.

దేశంలోని అయిదు ప్రాంతాలకు దక్షిణ, ఉత్తర, తూర్పు, పశ్చిమ, ఈశాన్య ప్రాంతాలను—అనుసంధిస్తే జేయడంతో అఖిలభారత గ్రిడ్ పని వారంభించగలదు. దీనితో జాతీయ స్థాయిలో పైన పేర్కొన్న ప్రయోజనాలు అభిస్తాయి. అయినప్పటికీ ఈ పని జరుగ గలదనుకొంటున్నారు.

తమిళనాడు విద్యుత్ సంస్థ అధ్యక్షుడు శ్రీ వి. బాలసుందరం పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ, మొత్తం విద్యుత్ గిరాకీని తట్టుకోడానికి వీలుగా ప్రతిరాష్ట్రం ఉత్పాదక స్థోవతును కలిగి వుండాల్సిన అవసరాలను గ్రిడ్ నివారించినదన్నారు.

—:o:—

సైన్యంలో బాలుర రిక్రూట్‌మెంట్

బెంగళూరు, మే 2: సైన్యంలో బాలురను రిక్రూట్ చేసుకోవడానికి అధికార బృందం వారు ఈ దిగువ కార్యక్రమం ప్రకారం పర్యటిస్తారు.

వాల్తేరు మే 18, 19 తేదీలు కాకినాడ మే 20, నర్సాపురం మే 22, రాజమండ్రి మే 24.

యోగ్యత: వయస్సు 15 సంవత్సరాలు ఎత్తు అయిదు అడుగుల రెండు అంగుళాలు బరువు 90 పౌనులు. ఛాతి 28 అం—30 అం. విద్య ఏడవ తరగతి అంతకంటేనూ.

ప్రత్యేక తెలంగాణాను కేంద్రం ఏర్పాటు చేయాలి

శ్రీ గౌతు లచ్చన్న ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 2:

ఎలాంటి యిబ్బంది లేకుండా ప్రత్యేక తెలంగాణాను ఏర్పాటు చేయాలని శ్రీ జి. లచ్చన్న ఒక ప్రత్యేక ప్రకటనలో పేర్కొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఉద్యమాన్ని ప్రజాస్వామ్యంగా నడిపించాలన్నారు.

సమ్మెకు హింసాత్మక చర్యలు జరగనీ సమీపంచలేని అంశం అని ఆయన పేర్కొన్నారు. పోలీసులు కఠినంగా వ్యవహరించడం వల్ల కాల్పులు జరుపుతూ ఉండడానికి వీలయ్యేదన్నారు. పోలీసు కాల్పులలో మరణించిన వారిపట్ల తమ సంతాపాన్ని వ్యక్తపరిచారు.

ఇప్పటికే జ్యుడీషియల్ విచారణ తుట్టుకోవడానికి ఒకటి కాదు రెండు కమిషనులు ఏర్పాటు చేయాలన్నారు.

ఆదివారం సమావేశమైన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభ్యులు ప్రత్యేక తెలంగాణా, ఆంధ్రలో మెజారిటీ పార్టీలు ప్రభుత్వాలు ఏర్పాటు చేసేవరకు యీ బాధ్యత స్వీకరించి ఉండవలసిందన్నారు.

"వియత్నాం నుంచి అమెరికా సేనల ఉపసంహరణ"

—ఈ ఏడాదే జరుగనున్న సూచన

వాషింగ్టన్, మే 2:

వియత్నాం నుంచి అమెరికన్ సైన్యాలను ఉపసంహరించాలనే కార్యక్రమం అధ్యక్షుడు నిక్సన్ పిలుపుతో ఈ ఏడాదే ప్రారంభించాలని అనుకుంటున్నట్లు తెలుస్తోంది.

ఈ ప్రతిపాదన మే నెలాఖరినే అయినా ఇప్పటికిలా శ్రీ నిక్సన్ అధ్యక్షుడు ఇలాగే నుడివడ్డారు.

ఉత్తర వియత్నాం సేనలు పెక్కిన్‌తీసుకు పోబడిన లేకున్నా కొంత అమెరికన్ సేనను వియత్నాం నుంచి అమెరికా తొలగించ గలదు సూచన సరకారి వర్గాలకు శాఖ అయ్యున్న దాతకాని ఒకరి ద్వారా వెల్లడైంది.

దక్షిణ వియత్నాంలో దళాల బలం అమెరికా దళాలు నిక్సన్ పిలుపు మేరకు తగ్గించవలసి వస్తుందని ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుతం అమెరికా సేనల ఉపసంహరణకు ఏమిటి నిర్ణయించగానే అంగీకరించవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

ప్రకటన

ఈ దిగువ నుదహరించిన వారిని ఆంధ్రపత్రిక దినపత్రిక సచిత్రవారపత్రిక మరియు భారతులను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు మా స్టాల్ వెండరుగా నియమించబడినారు.

పేరు	ఊరు	జిల్లా
M/S శ్రీనివాస సంగమగిరి	గుంటూరు	
ఏజెన్సీస్		

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది వూళ్లలో ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్ర వారపత్రిక మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు స్టాల్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
ఉండి	పశ్చిమ గోదావరి
కొప్పాక	"
మానికొండ	కృష్ణా
జడ్చర్ల	మహబూబ్‌నగర్

మేనేజరు, ఆంధ్రపత్రిక.

BLW+SH

ఇంజను వాల్వులు

దిగుమతిచేయబడిన విదేశీ మిశ్రమ ఉక్కులో తయారైనవి ప్రతి వాల్వు ప్రత్యేకంగా పరీక్షింపబడి, నిర్ఖచ్చితంగా అయితేనే, మన్నిక గలవి.

విదేశీ దిగుమతి సరఫరాను తీసివేసినవి

ఉత్పత్తిదారులు

షామా ఇంజన్ వాల్వుస్ లిమిటెడ్

Under Licence from:
BAYERISCHES LEICHTMETALLWERK KG, WEST GERMANY

మేనేజింగ్ ఏజెంట్స్: బి. ఎ. ఖన్నా & కంపెనీ ప్రై॥ లి॥
14 F, కాన్‌ట్ ప్లేస్, న్యూఢిల్లీ-1

వైద్యరత్నం పి. ఎన్. వారియర్స్

ఆర్య వైద్యశాల

కొట్టక్కల్ (కేరళ రాష్ట్రం)

స్థాపితము: 1902

THE ARYA VAIDYA SALA KOTTAKAL
REGD. TRADE MARK

రిజిస్టర్డు ట్రేడ్ మార్కు

హెడ్ ఆఫీసు టెలిఫోన్స్ — కొట్టక్కల్ ఎక్స్‌ఛేంజి

ఆఫీసు— మేనేజింగ్ ట్రస్టీకి	చీఫ్ ఫిజీషియన్ ... ఫోన్ నెం 25
మేనేజర్‌కు ఎక్స్‌టెన్షన్‌లో ... ఫోన్ నెం. 31	మేనేజింగ్ ట్రస్టీ (నివాసం) ఫోన్ నెం 27
నర్సింగ్ హోమ్ ... ఫోన్ నెం. 44	మేనేజరు (నివాసం) ఫోన్ నెం 26

మద్రాసు బ్రాంచి:

నెం. 1, కృష్ణమాచారి రోడ్, నుంగంబాక్కం, మద్రాసు-34. (ఫోన్ నెం. 811275)

—బ్రాంచి ఆఫీసులు:—

1. కోజికోడ్ (ఫోన్ నెం. 2155)	5. ఈరోడు (ఫోన్ నెం 172)
2. పాలఘాట్ (ఫోన్ నెం. 104)	6 తిరూరు (ఫోన్ నెం 31)
3. —,— పల్లిడిపో (ఫోన్: 584)	7. ఎర్నాకులం (ఫోన్ నెం 3026)
4. ఆల్వే.	8. త్రివేంద్రం (ఫోన్ నెం 3924)

మరియు 100 అధికారం పొందిన ఏజెన్సీలు, డిపోలు గలవు

మా కొట్టక్కల్ హెడ్ ఆఫీసువద్దను మరియు అన్ని బ్రాంచీలయందు నేర్పరులైన వైద్యులనుండి సలహాలు మరియు అసలైన ప్రామాణికమైన ఆయుర్వేద ఔషధములు లభించును. పోస్టుద్వారాకూడా కొట్టక్కల్‌నుండి మా ప్రధానవైద్యునిచే వైద్యసలహాలు పంపబడును మరియు మా ప్రధాన వైద్యుని పర్యవేక్షణలో పిలిచిన, పరకిరి వగైరాలవంటి ప్రత్యేకనిత్యులు మా యొక్క స్వర్ణోత్సవ నర్సింగ్ హోమ్, కొట్టక్కల్ నందు జరుపబడును

మేనేజింగ్ ట్రస్టీ.

Arles

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. II

Applications are invited for undermentioned posts. Age as on 1.1.69 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable upto 45 years for certain categories of displaced persons from Pakistan, repatriates from Burma and Ceylon and for persons who migrated from East African countries of Kenya, Uganda and the United Republic of Tanzania. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes. candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 2nd June, 1969 (16th June, 1969 for applicants from abroad and for those in the Andaman & Nicobar Laccadive, Minicoy and Amindivi Islands) Treasury receipts not acceptable.

Posts at S. Nos. 4 and 14 permanent Posts at (b) and (c) at S. No. 13 and posts at S Nos 1 and 8 temporary but likely to be made permanent. Posts at (a) at S No 13 and posts at S Nos. 2, 6, 7, 9, 11 and 15 temporary but likely to continue indefinitely. Some posts at S. No. 15 may become permanent eventually. Posts at S. Nos. 3, 5, 10 and 12 temporary but likely to continue

Two posts at S. No. 9 and one post at S No 10 reserved for Scheduled Castes candidates One post at S No. 9 reserved for Scheduled Tribes candidates Post at S No 6 reserved for Scheduled Castes candidates, failing which reserved for Scheduled Tribes candidates One post at (b) at S. No 1 reserved for released Emergency Commissioned/Short Service Commissioned Officers who were commissioned in the Armed Forces after 1.11.1962. Six posts at S No 15 reserved for Graduate Engineers who served as Commissioned Officers in the Armed Forces during the last emergency and are late released. If suitable candidates from the reserved categories are not available, all the above posts are to be treated as unreserved

Of the posts at (a) and (c) at S No 13, one post each reserved for Scheduled Castes and two posts each reserved for released Emergency Commissioned Officers Two posts at S. No. 13 reserved for Scheduled Castes candidates and one post at S. No. 15 reserved for Scheduled Tribes candidates For all the above posts, applications are invited only from candidates belonging to reserved categories

1. One Professor in Irrigation & Hydraulics Engineering, Post-Graduate Course, Punjab Engineering College, Chandigarh Administration. Pay Rs. 1500—50—1750. Age 45 years and below. Qualifications essential: Doctor's degree or Master's degree in Irrigation & Hydraulics Engineering after B.Sc. Engineering (Civil) of a recognised university with about twelve years of teaching, research, design and practical experience including at least five years' experience of teaching degree classes.

2. One Assistant Registrar General, Office of the Registrar General, India, Ministry of Home Affairs. Pay Rs. 1100—50—1400. Age 45 years and below. Qualifications essential (i) Master's degree in Linguistics of a recognised university or equivalent. Or Master's degree in Sanskrit and Master's degree in a modern Indian language of a recognised university with evidence of specialisation and training in modern methods of linguistic researches. (ii) About eight years' experience of participation and guidance of investigation and/or research in the field of linguistics with special reference to problems of lesser known/Tribal languages; language classification; language demography and socio-linguistics.

3. One Deputy Film Officer, Armed Forces Film & Photo Division, Ministry of Defence. Pay Rs. 700—40—1100—50/2—1250. Age 45 years and below. Not relaxable for Government servants. Qualifications essential (i) Degree of a recognised university or equivalent. (ii) About five years' experience of production of motion picture films, in a responsible capacity, in a reputed organisation. (iii) Knowledge of Indian History and Culture, and current affairs. (iv) Proficiency in the technique of photography.

4. One Head of Department in Civil Engineering, Polytechnic Institute, Narsingarh, Government of Tripura. Pay Rs. 600—40—1000. Age 40 years and below. Qualifications essential (i) At least a second class degree in Civil Engineering of a recognised university or equivalent. (ii) About five years' professional experience including about two years in teaching.

5. One Lecturer in Mathematics, Army Cadet College, Poona, Ministry of Defence. Pay Rs. 400—30—640—40—800. Age 35 years and below. Qualifications essential (i) At least second class Master's degree in Mathematics of a recognised university/institute or equivalent. (ii) About five years' teaching experience in a recognised college or university or defence training establishment as a Master or Assistant Master.

6. One Process Engineer (GTA Class II), Production Planning & Control Organisation, Naval Dockyard, Bombay, Ministry of Defence. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 30 years and below. Qualifications essential: Degree in Mechanical Engineering of a recognised university or equivalent; Or Diploma in Mechanical Engineering of a recognised institution with about four years' experience in a general engineering workshop.

7. One Assistant Librarian (Chinese), National Library, Calcutta, Ministry of Education & Youth Services. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 35 years and below. Qualifications essential (i) Degree or diploma in Chinese Language of a recognised university/institution with thorough knowledge of Chinese Language as spoken and written. (ii) Degree or diploma in Librarianship of a recognised university/institution. Note: In case a suitable candidate possessing essential qualification (ii) above is not available, a candidate possessing essential qualification (i) above may be selected for the post on the condition that he qualifies for the degree or diploma in Librarianship within a period of three years.

8. Four Junior Scientific Officers, Institute of Tropical Meteorology, Poona, India Meteorological Department. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 30 years and below. Qualifications essential: Master's degree or equivalent in Meteorology, Physics, Mathematics, Applied Physics, Geophysics or Physical Chemistry. Note: A candidate with Physical Chemistry or Mathematics in M.A./M.Sc. should have passed the B.A./B.Sc. examination with Physics as one of the subjects of study.

9. Three Assistant Geologists, Exploratory Tubewells Organisation, Faridabad, Ministry of Food, Agriculture, Community Development & Co-operation (Department of Agriculture). Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 35 years and below. Qualifications essential: Master's degree in Geology of a recognised university or equivalent or Diploma in Geology of Indian School of Mines & Applied Geology, Dhanbad.

10. Two Principals/Assistant Inspectors of Training/Vice-Principals, Directorate of Employment, Training & Technical Education, New Delhi. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 35 years and below. Qualifications essential: Degree in Mechanical/Electrical Engineering of a recognised university or equivalent. OR (i) Diploma in Mechanical/Electrical Engineering of a recognised university/institution or equivalent. (ii) About five years' professional or teaching experience in a reputed concern or in a training institute.

11. Four Architectural Assistants, Directorate General of Health Services. Pay Rs. 325—15—475—EB—20—575. Age 30 years and below. Qualifications essential: Degree in Architecture of a recognised university/institution or equivalent qualification.

12. One Lecturer in Ear, Nose & Throat, Ministry of Health, Family Planning, Works, Housing & Urban Development. Specialists Grade of Central Health Service Class I. Pay Rs. 600—40—1000—EB—50—1300 plus non-practising allowance @ 50% of pay subject to a maximum of Rs. 600 p.m. Age 45 years and below. Qualifications essential (i) A recognised medical qualification included in the First or the Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of educational qualifications included in Part II of the Third Schedule should fulfil the condition stipulated in the Section 13(3) of the Indian Medical Council Act, 1956. (ii) Post-graduate degree qualifications, i.e., M.S., F.R.C.S. (with Otolaryngology), or equivalent. (iii) At least three years' experience as Registrar/Tutor/Demonstrator in the concerned speciality in a medical college teaching institution.

13. (a) Three Assistant Administrative Officers, Department of Defence Production, Directorate General of Inspection, (b) Three Assistant Administrative Officers, and (c) Five Stores Officers, Research & Development Organisation, Ministry of Defence. Separate applications with separate fees must be submitted for each of the posts at (a) (b) and (c) Pay Rs 350—25—500—30—590—EB—30—800. Age 30 years and below. Qualifications essential For all posts (i) Degree of a recognised university. For posts at (a) and (b) (ii) Knowledge of Government rules and regulations (iii) About five years' experience of administrative, accounts and establishment work in a Government or semi Government organisation or in a commercial concern of repute, of which three year should be in a supervisory capacity For posts at (c) (ii) Training in indentung purchase and maintenance of technical stores and keeping of stores accounts. (iii) About three years experience in responsible capacity in Government departments or in public body or in a private concern of repute

14 One Deputy Director (Technology), All India Handicrafts Board Ministry of Foreign Trade & Supply Pay Rs 700—40—1100—50/2—1250 Age 45 years and below Qualifications essential (i) Degree in Mechanical Engineering of a recognised university or equivalent (ii) About five years' practical experience in a workshop manufacturing small tools and implements

15. Twenty Assistant Executive Engineers (Civil), General Reserve Engineer Force, Border Roads Development Board, Ministry of Parliamentary Affairs, Shipping & Transport Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950 Age 30 years and below Not relaxable for Government servants Qualifications essential (i) Degree in Civil Engineering of a recognised university or equivalent (ii) About three years experience (about one year for those possessing post-graduate qualification) as engineer in civil construction work, preferably experience of construction of roads and bridges on projects involving use of earth moving equipment

CORRIGENDUM

Five Medical Officers, Four (Male and One (Female), Ministry of Health Family Plan

లండన్‌లో వేలాది కార్మికుల సమ్మె

సమ్మెల నిషేధ శాసనానికి వ్యతిరేకంగా 150 వేల మంది ప్రదర్శనలు

లండన్, మే 2: బ్రిటిష్ ప్రభుత్వం కార్మికుల, ఉద్యోగుల సమ్మెలను నిషేధించే శాసనం తీసుకురావాలని నిర్ణయించింది. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా వేలాది కార్మికులు నిన్నలండన్ నగరవీధులలో మే ఖచ్చితం సంరంభంగా పెద్దయెత్తున ప్రదర్శనలు జరిపారు.

ఈ ప్రదర్శనలో 150 వేలమందికిపైగా కార్మికులు పాల్గొన్నారు.

ఈ ప్రదర్శనల ఫలితంగా లండన్‌లోని రేవులు, మార్కెట్లు, వార్తాపత్రికల కార్యాలయాలలో పని స్తంభించిపోయింది. లండన్ నగరంలో అనేక చోటులలో రాకపోకలు స్తంభించి నట్లు.

లండన్ ఓవర్ మైదానంలో వస్త్రమిల్లు కార్మికుల పరిషత్ జరిపిన జూడలన్నీ ప్రదర్శనలలో పాల్గొన్నారు.

ప్రదర్శనలు 'ఎల్బన్ రాజీనామా తీసుకోవాలి' అంటూ నినాదాలు చేశారు.

7 వేల మంది రేవు కార్మికుల సమ్మె

లండన్‌లోని పెద్ద పోర్టులోని రేవుల సంస్థ అయిన రాయల్ కంపెనీకి చెందిన విడువేల మంది కార్మికులు నిన్నటినుంచి సమ్మె ప్రారంభించినందున తొమ్మిది పెద్ద నౌకాశ్రయాలు నిస్సత్తువగా పడివున్నాయి. ఈ తొమ్మిది నౌకాశ్రయాలలోనూ సుమారు 150 నౌకల ప్రయాణాలు నిలిపివేస్తాయి.

బర్మింగ్‌హామ్ నగరంలోని 'లేలాండ్' మోటారుకార్ల కర్మాగారంలో కార్మికుల సమ్మె ఫలితంగా పని నిలిచిపోయింది. కాని పార్టీ అధికార కంపెనీలో కొంతమంది కార్మికులు పనిలోకి వచ్చారని ప్రకటించబడింది.

ఇంగ్లాండ్ ఈశాన్య భాగంలోగల మెర్సిసైడ్ పట్టణాల పెద్దరేవులో 10 వేలమంది కార్మికులు సమ్మెచేసినందు ఫలితంగా 90 నౌకలు నిలిపివేయబడ్డాయి.

పట్టు విరాడ్డపైన సమ్మెలో పాల్గొనే వారికి నగదు జరిమానాలు కూడా విధించే చట్టం కూడా రద్దుచేయాలని బ్రిటిష్ లేబరు ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ సమస్యపై లేబరుపార్టీలో తీవ్రమైన నిరసనలు తలెత్తాయి.

ప్రాగ్‌లో ప్రదర్శనలు

ప్రాగ్, మే 2— నిన్న మే దినోత్సవ సందర్భంగా ఆక్కడి చెకోస్లావేకియా కూడలిలో జరిగిన ప్రదర్శనకు చెదరగొట్టడానికి పోలీసులు మిలటరీని తర్వాత పైనికులపై కాల్పులు చేసినట్లు వార్తలు.

బ్రూనోలోని చెకోస్లావేకియా గ్రామానికి చెందిన పూలమార్కెట్, చెకోస్లావేకియా మొదటి అధ్యక్షుడైన మసారిక్, ఇటీవల ఆత్మాహుతి కావించుకున్న విద్యార్థి జాన్‌పాలకుడు జన్ పాలాకు చిత్రపటాలను అమ్మకానికి పెట్టినట్లు వార్తలు. పోలీసులు వచ్చి ఈ చిత్రపటాలను తీసివేసి జనాన్ని చెదరగొట్టడానికి ప్రయత్నించారు.

చెకోస్లావేకియాలోని ఇతర నగరాలలో కూడా మే దినోత్సవం సందర్భంగా ప్రదర్శనలు జరిగాయి.

పెకింగ్, మాస్కోలలో కూడా మే దినోత్సవాలు జరిగాయి.

—o:o—

ఆయుర్వేద వైద్య విద్యార్థుల పరీక్షలు

విజయవాడ, మే 2: శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద కళాశాల (విజయవాడ), శ్రీ రామమోహన ఆయుర్వేద కళాశాల (గుంటూరు) విద్యార్థులకు మే నెలలో జరిగే పరీక్షలకు అయిదవ సంవత్సరపు పార్టు-2 పరీక్షలు విజయవాడ, గుంటూరు కేంద్రాలలోనే జరిగేటట్టు ఉత్తర్వులు జారీ చేయగలమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఇండియన్ మెడిసిన్ శాఖ ప్రత్యేకాధికారి శ్రీ టి. శివచంద్ర ఇటీవల లుక్కడి ప్రకటించారు. విజయవాడలో ఒక ఆయుర్వేద ఆసుపత్రిని ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని? కూడా ఆయన ప్రకటించారు.

విజయవాడ ఆయుర్వేద మాన్య ఫార్మసీ సంఘంవారు దుర్గాభవనంలో తమ గౌరవార్థం చేసిన తేనీటిసందు అనంతరం ప్రభుత్వ శ్రీ శివచంద్ర ప్రకటించారు. డా. వోలిపెంకటేశ్వరశాస్త్రి అధ్యక్షత వహించారు. డా. డి. రాధాకృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

భావప్రకటనా స్వేచ్ఛ

కాంగ్రెస్ అధ్యక్షునికి అర్జున్ అరోరా లేఖ

న్యూఢిల్లీ, మే 2: ఏ పార్టీకి చెందని సభ్యులు ప్రముఖులను సమస్యపై జరిగే చర్చలో పాల్గొనడానికి కాంగ్రెస్ వారు అనుమతి నివ్వాలని రాజ్యసభ సభ్యుడు శ్రీ అర్జున్ అరోరా కాంగ్రెస్ అధ్యక్షుని కోరారు.

శ్రీ నిజలింగప్పకు ఆయన ఒక లేఖ వ్రాస్తూ, అన్ని రకాల సంకల్పాలను వివరించడానికి అభిమతే ప్రతి అవకాశాన్ని కాంగ్రెస్‌వారు వినియోగించుకోవాలని అన్నారు.

'థ్రిల్ట్ డేవిస్ పోయెమ్ 'బిర్డ్స్—మోర్టల్' అన్న అంశంపై ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించడానికి తాను ఈ ఉద్దేశ్యంతోనే అంగీకరించానని ఆయన వెల్లడించారు.

ఇటీవల ఢిల్లీలో జరిగిన ఆ సభలో శ్రీ అరోరా, శ్రీ ఎ. పి. జైన్ పాల్గొన్నందుకు, కాంగ్రెస్ పార్టమెంటరీ వారు కార్యనిర్వాహక సభ్యులు వెళ్ళుమంది మొన్న తీవ్ర అభ్యంతరం తెలిపారు.

ఈ సభలో పాల్గొని పార్టీ నిర్దిష్టాభిప్రాయాలు ప్రకటించకుండా పార్టీ ప్రతినిధులను నిరోధించినందువల్ల కాంగ్రెస్‌కు ఎలాంటి లాభం చేకూరదని శ్రీ అరోరా పేర్కొన్నారు. ముఖ్యమైన సమస్యపై చర్చను నిలిపివేయించడానికి ప్రయత్నించడం ఒక నివేదనమై పోయిందని ఆయన విమర్శించారు.

అశ్లీల ప్రచురణల నిరోధానికి రచయితలు, శాస్త్రజ్ఞులతో ఉన్నతాధికార సంఘం

న్యూఢిల్లీ, మే 2: బ్రిటన్‌లోని "రాయల్ కమిషన్ ఆఫ్ ఆర్ట్స్" పద్దతిలో విజ్ఞాన శాస్త్రం, సాహిత్యం, కళలలో ప్రముఖులైన వ్యక్తులు సభ్యులుగా వుండే ఉన్నతాధికార సంఘాన్ని నెలకొల్పాలని అశ్లీల ప్రచురణల నిరోధచట్టం సవరణబిల్లు పరిశీలక సంఘం సిఫార్సు చేసింది.

పరిశీలకసంఘంలో పనిచేసిన సభ్యుడు, అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం (ఇండ), నిన్న లోక్‌సభకు నివేదించారు.

అసభ్యమైన విషయాలు అచ్చువేయటం, అమ్మకం జరపటం, విక్రయం జరపటం, వ్యాప్తి (సర్క్యులేషన్) చేయటం నిరోధనిరోధించే ప్రస్తుత శాసనాన్ని పటిష్టం చేయాలనేదానికి కమిటీ సిఫార్సుచేసింది.

దివాన్ చమన్‌లాల్ ప్రతిపాదించిన లూ బిల్లును పరిశీలక సంఘం ఒక సవరణ తయారుచేసింది. అసభ్యకర విషయాలు రచయారుచేయడం, అచ్చువేయటం, విక్రయించటం లేక అట్టి అసభ్యకర ప్రచురణలను దిగుమతి చేసుకొని విక్రయించటం కన్నా సినిమాలే వారికంటే నటులవర్తనకు ఒక 'బాండు' తీసుకోవాలని, ప్రస్తుత శాసనాన్ని పటిష్టం చేసేందుకు సవరణలు సూచించటం జరిగింది.

అసభ్యకర సాహిత్యానికి సంబంధించి వున్న భారతీయ అభిప్రాయాలలోని వ్యత్యాసాలలో లోపాలను తగిలి సవరించుటకు ఉద్దేశించిన లూ బిల్లును రాజ్యసభ 1967 డిసెంబరులో ఆమోదించింది.

లోక్‌సభలో లూ బిల్లు పరిశీలనకు గతనెలవ తారీఖు మార్చి నెలలో శ్రీ డి. సి. శర్మ ప్రతిపాదించారు. గత సంవత్సరం ఏప్రిల్ నెలలో పరిశీలక సంఘానికి బిల్లును నివేదించారు.

ప్రతిపాదించిన పై ఉన్నతాధికార సంఘం మరోకొందరు మహిళలు కూడా సభ్యులుగా వుండాలని పరిశీలక సంఘం సూచించింది.

అట్టి ఉన్నతాధికార సంఘం వలన గొప్ప కళల సృష్టికి, ఉన్నత సాహిత్య రచనకు దోహదం కాగలదని పరిశీలక సంఘం తన అభిప్రాయాన్ని వ్యక్తంచేసింది.

తమ రచనలు అసభ్యకరంగా వున్నాయనే నెపంతో కేసులెదుర్కొనే భయంతో వెనుకాడే రచయితలు, కళాకారులు లూ చట్టాధికార సంఘం స్థాపనతో, తమ రచనలను, కళాఖండాలను ఆ సంఘం అభిప్రాయానికి నివేదించవచ్చునని కూడా పరిశీలక సంఘం పేర్కొన్నది.

ఉన్నతాధికార సంఘం అభిప్రాయం రచయితలకు, ప్రచురణకర్తలకు, అదితరులకు మార్గదర్శకంగా ఉండగలదనికూడా పేర్కొనబడింది.

ఈ అంశాలు దృష్ట్యా అట్టి బిల్లును ప్రభుత్వం త్వరలో నిర్మించగలదనే ఆశాభావం పరిశీలక సంఘం వ్యక్తం చేసింది.

ఈజిప్టు పట్టణాలపై దాడిచేస్తే ప్రతీకారం

ఇజ్రేల్‌కు నాసర్ హెచ్చరిక: అరిబ్ లమధ్య చీలికకు అమెరికాయత్నిస్తున్నట్లు ఆరోపణ

కైరో, మే 2:

ఇజ్రేల్‌లోని జానావాన కేంద్రాలపై తమ విమానాలు కూడా దాడిచేయగలవని, ఇజ్రేలీ విమానాలు ఇటీవల తమ దేశంలోని పౌర కేంద్రాలపై దాడిచేసినందువల్ల ప్రతీకార చర్యలు గైకొనే హక్కు తమకు కలదని ఐక్య అరిబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు గమాల్ అబ్దుల్ నాసర్ హెచ్చరించారు.

కైరోకు సమీపంలో వున్న హెల్వాన్ పట్టణంలో మే దినోత్సవం సందర్భంగా నిన్న 14 వేల మంది హాజరైన కార్మికుల సభలో నాసర్ ప్రసంగిస్తూ, గత కొన్ని వారాలలో ఈజిప్టు తీరప్రాంతాలు నాయిజ్ క్యాకు ఆవల గల ఇజ్రేలీ స్థావరాలలో 60 శాతాన్ని ధ్వంసం చేసినని పురాతత్వశాస్త్రవేత్తలు కూడా ధ్వంసం చేసేవరకు కాల్పులు విరమించబోమని చెప్పారు.

అరబ్, ఇజ్రేలీ మధ్య ఇటీవలి వారాలలో పోరాటం ఉధృతమైంది. కీలకమైన ఇజ్రేలీ పట్టణాలపై దాడి చేయగలమని ఈజిప్టు యుద్ధ నౌకలు చెప్పడం ఈ నెలలో ఇది రెండవసారి.

నూయజ, ఇస్మాలియా నగరాలపై ఇజ్రేలీలు దాడిచేసి తర్వాత ఇజ్రేల్‌లోని పౌరకేంద్రాలపై దాడి చేయాలని తమ సైన్యాధికారులు గత మార్చి 27వ తేదీన నిర్ణయించారని అయినా అప్పుడు తమకు ఆదేశం లేదని కాని ఇజ్రేల్ పౌర కేంద్రాలపై దాడిచేసే సమయం ఇప్పుడు వచ్చిందని ఆయన తెలిపారు.

అధ్యక్షుడు నాసర్ ధృఢ విశ్వాసంతోను, ఉత్సాహంతోను కనిపించారు.

శత్రువుదాడి ప్రమాదం చేసినప్పుడు తిప్పికొట్టడానికి ఈజిప్టు సేనలు సిద్ధంగా వున్నాయని కాని తగిన సమయం వచ్చేవరకు ఈ బలాన్ని దాచుకోవలసిన చెప్పారు.

టెల్‌అవీవ్ రోయల్‌లోని జనావాస ప్రాంతాలపై ఇజ్రేలీ విమానాలు చేసిన దాడులు పూర్తిగా విఫలమైనవని, దాడి చేయడానికి వచ్చిన వారు తలదాచుకోవడానికి ముందే ఇజ్రేల్ అధికారులు ప్రకటన తయారుచేసి విడుదల చేశారని ఇటీవల పార్శ్వాలమధ్య నాసర్ ప్రకటించారు.

అయినప్పటికీ తమ పౌర కేంద్రాలపై ఇజ్రేల్‌దాడి చేసినందువల్ల, ఇజ్రేల్‌లోని పౌర కేంద్రాలపై దాడి చేసే హక్కు తమకు వచ్చిందని అయన అన్నారు.

అమెరికాపై ఆరోపణలు

ఇజ్రేలీలో శాంతి సంధాన కుదుర్చుటకు చేయగల అరబ్‌లో ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి అమెరికా ప్రయత్నిస్తున్నదని నాసర్ విమర్శించారు.

"అమెరికా గత దీర్ఘకాలంగా ఇలాంటి ప్రయత్నమే చేసింది. కాని మేము నిరాకరించాము. అరబ్ ప్రపంచంలో ఒక అంగుళం భూభాగం కూడా ఇతరులు దురాక్రమణలో వుండడానికి మేము సమ్మతి వ్యక్తపరచలేదు. ఇజ్రేల్ ఆక్రమిత ప్రాంతాలు పరాయి పరిపాలనలో వున్నప్పటికీ మేము ఎంతమాత్రమూ సమ్మతించలేదు.

రాజకీయ పరిష్కారం పొందడం ఇప్పటికి 1967 జూన్‌లో 22వ తేదీ తర్వాత ఆ ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. అరబ్ ప్రపంచం మధ్య ఇజ్రేల్ వైఖరిలో ఏ పరివర్తనా కలిగించడం పొరుగువారి మధ్య సంధానాలు ఏర్పడడానికి సహకారం కోరడం అన్నది. అందులోని విధాన్ని తప్పు పట్టడానికి వీలు లేదు.

సమస్యలన్నిటికీ కారణం అరబ్ ప్రపంచం ఇజ్రేల్ మధ్య ఘర్షణ అని అనుకోవడం పొరపాటు